# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక : 273 (కాంప్లిమెంటరీ కాపీ) మంగళవారం09 జులై2024 పేజీలు : 12 Digital Edition


## ఇడుపులపాయలో నివాళులర్పించిన జగన్



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైసీపీ అధినేత జగన్ నివాళులర్పించారు. వైఎస్సార్ జిల్లాలోని ఇడుపులపాయలో వైఎస్సార్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతీమణి భారతితో కలిసి పుష్పాంజలి ఘటించారు. తండ్రి సమాధి వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం అనంతరం తండ్రి సమాధి వద్ద జగన్మోహన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తల్లి వైఎస్ విజయమ్మ, జగన్ను కౌగిలించుకొని భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా తల్లిని ఆయన సముదాయించారు. అనంతరం జగన్ తన మూడు రోజుల పర్యటన ముగించుకొని తాడేపల్లికి బయల్దేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ చెందిన మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు.

## వైయస్ సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

వైఎస్సార్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. గాంధీ భవన్ లో నేడు జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు.. ఇక్కడ ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, వైఎస్సార్ ముద్ర ప్రజల గుండెల్లో భద్రంగా ఉందన్నారు. సంక్షేమం అంటే వైఎస్సార్ గుర్తుకొస్తారని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు వైఎస్సార్ సంక్షేమమే స్ఫూర్తి అని అన్నారు. వైఎస్సార్ భౌతికంగా ప్రజల మధ్య లేకున్నా ఆయన స్ఫూర్తి బతికే ఉంటుందన్నారు. వైఎస్ అకాల మరణం కాంగ్రెస్ కు తీరని లోటన్నారు. వైఎస్సార్ నిజమైన వారసులు కాంగ్రెస్ లో కి రావాలని సూచించారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తాని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి వైఎస్సార్ ఎంతో కృషి చేశారని చెప్పారు. రాహుల్ జోడో యాత్రకు వైఎస్సార్ పాదయాత్ర స్ఫూర్తి అని వెల్లడించారు.



## తెలంగాణలో 35 కార్పొరేషన్లకు ఛైర్మన్ల నియామకం

ప్రజా గొంతుక/హైదరాబాద్:

తెలంగాణలో కార్పొరేషన్ల ఛైర్మన్ల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. 34 మంది కార్పొరేషన్ ఛైర్మన్లను నియమిస్తూ,ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది.

పలు కార్పొరేషన్లకు గతం లోనే ఛైర్మన్లను ప్రకటించిన ప్పటికీ పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో జీవో విడుదలను పెండింగ్‌లో ఉంచింది. ప్రస్తుతం కోడ్ ముగియడంతో అధికారి కంగా ఉత్తర్వులు ఇచ్చింది.

విత్తనాభివృద్ధి ఛైర్మన్‌గా అన్వేష్‌రెడ్డి.అగ్రో పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కాసుల బాలరాజు

ఆయిల్ సిడ్స్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా జంగా రాఘవరెడ్డి.

రాష్ట్ర సహకార సంఘం ఛైర్మన్‌గా మోహన్‌రెడ్డి

గిడ్డంగులు సంస్థ ఛైర్మన్‌గా నాగేశ్వరరావు

ముదిరాజ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

మత్స్యసహకార సమాఖ్య ఛైర్మన్‌గా మెట్టు సాయికుమార్

గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌గా రియాజ్

అటవీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా పొదెం వీరయ్య

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్‌గా కాల్వ సుజాత

పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా గురునాథ్‌రెడ్డి

సెట్ విన్ ఛైర్మన్‌గా గిరిధర్‌రెడ్డి కనీస వేతనాల సలహా బోర్డు ఛైర్మన్‌గా జనక్ ప్రసాద్

నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ విజయ్‌బాబు

హస్త కళల అభివృద్ధి ఛైర్మన్‌గా నాయుడు సత్యనారాయణ

ఖనిజాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా అనిల్ ఎర్రవాత్

టీజీఐఐసీ ఛైర్‌పర్సన్‌గా నిర్మలాజగ్గారెడ్డి

వాణిజ్య ప్రోత్సాహక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా ప్రకాశ్‌రెడ్డి

సాంకేతిక సేవల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా మన్నె సతీష్‌కుమార్

పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా చల్లా నరసింహారెడ్డి

శాతవాహన పట్టాణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా కె.నరేందర్‌రెడ్డి

కాకతీయ పట్టాణాభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా ఈ.వెంకటరామిరెడ్డి

రహదారి అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా మల్‌రెడ్డి రామిరెడ్డి

పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్‌గా పటేల్ రమేశ్‌రెడ్డి

తెలంగాణ ఫుడ్స్ ఛైర్మన్‌గా ఎం.ఎ.ఫహీమ్

మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్‌గా శోభారాణి

వికలాంగుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా ఎం.వీరయ్య

స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌గా శివసేనారెడ్డి

సంగీత నాట్య అకాడమీ ఛైర్‌పర్సన్‌గా అలేఖ్య పుంజాల

ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఎన్.ప్రీతం

బీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నూతి శ్రీకాంత్

ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బెల్లయ్య నాయక్

గిరిజన కార్పొరేషన్ ఛైర్మన్‌గా కె.తిరుపతి

ఎంబీసీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా జైపాల్

## భారత్ జోడోయాత్రకు స్ఫూర్తి వైయస్సార్

ప్రజా గొంతుక డెస్క్:



వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసలైన ప్రజా నాయకుడు అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దివంగత నేత, మాజీ సీఎం వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా రాహుల్ నివాళు లర్పించారు. ఈ మేరకు ఆయనతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా వీడియో రిలీజ్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఆయనకు నా నివాళులు, ప్రజానీకానికి ఆయన నిజమైన నాయకుడు. ఎప్పుడూ ప్రజల కోసమే బతికిన నేత, ఏపీ, భారతదేశ ప్రజల అభ్యున్నతి, సాధి కారతపై ఆయన చూపిన అంకితభావం, నిబద్ధత ఎంతో మందికి మార్గదర్శకం.వైఎస్సార్ బతికి ఉంటే.. ఆయన ఇప్పుడు బతికే ఉంటే ఏపీ ముఖచిత్రం వేరేలా ఉండేది. కష్టాలు, కన్నీళ్లు ఉండేవి కావు. వైఎస్ఆర్ వారసత్వాన్ని షర్మిల సమర్థంగా ముందుకు తీసుకువెళ్తుంది .ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుంది. వైఎస్ఆర్లో ఉన్న ధైర్యం, సిద్ధాంతాలు, నాయకత్వ లక్షణాలు షర్మిలలో చూశాను' అని చెప్పుకొచ్చారు. అదేవిధంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి తాను వ్యక్తిగతంగా చాలా నేర్చు కున్నట్లు చెప్పారు. భారత్ జోడో యాత్రకు రాజశేఖర్ రెడ్డి పాదయాత్రే స్ఫూర్తి అని ఈ సందర్భంగా రాహుల్ పేర్కొన్నారు. నాడు రాజశేఖర్రెడ్డి ఎండను, వర్షాన్ని లెక్క చేయకుండా పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. ఆయన స్ఫూర్తితోనే భారత్ జోడో యాత్రను చేపట్టినట్లు ఈ సందర్భంగా తెలిపారు.

## రష్యా చేరుకున్న ప్రధాని మోదీ

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధానమంత్రినరేంద్రమోదీ సోమవారం సాయంత్రం రష్యాచేరుకున్నారు. మాస్కోలో దిగిన ప్రధాని మోదీకి అధికారులు సాదర స్వాగతం పలికారు. రష్యన్‌చేపట్టనున్నా రు.డ్యాన్స్ ట్రూప్‌ప్రత్యేకంగాదండియా,గర్బానృత్యంతోభారత ప్రధానిని స్వాగతించింది. రష్యా అధ్యక్షుడుపుతిన్ ఆహ్వానం మేరకు మోదీ మాస్కో వెళ్లారు.

రెండు రోజుల పాటు పర్యటన చేపట్టనున్నారు.





## కొట్టుకుపోయిన రైల్వే లైన్

ప్రజా గొంతుక/ఉత్తరప్రదేశ్:

యూపీలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ క్రమంలో భారీ వర్షాల వల్ల శారదా నదికి వరద పోటెత్తింది.

వరద నీటి వల్ల ఫిలిబిత్ ప్రాంతంలో రైల్వే లైన్ కొట్టుకుపోయింది. రైల్వే ట్రాక్ కింద వరద నీరు ఉధృతితో ప్రవహిస్తోంది. ఈ కారణంగా ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలు నిలిచి పోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



## హైదరాబాదును అభివృద్ధి చేసింది చంద్రబాబు

ప్రజా గొంతుక డెస్క్::



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వల్లే అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ అభివృద్ధి చెందిందని సినీ నటుడు సుమన్ పేర్కొన్నారు. ఆత్మకూరులో ఆదివారం మాట్లాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగే వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున కేంద్రం నుంచి ఎక్కువ నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అభివృద్ధిలో పదేళ్లు వెనక్కిపోయిన రాష్ట్రాన్ని ఈ ఐదేళ్లలో మళ్లీ ముందు నిలపాల్సి ఉందన్నారు. జగన్ కొన్ని మంచి పనులు చేసినప్పటికీ జనం ఆయనకు ఓటు వేయలేదన్నారు. సినీ పరిశ్రమ ఏపీకి రావాలని ఆకాంక్షించారు.

## వర్షం ఎఫెక్ట్.. 50 విమానాలు రద్దు

ప్రజాగొంతుక న్యూస్ డెస్క్:



వర్షం ఎఫెక్ట్.. 50 విమానాలు రద్దు

దేశ ఆర్థిక రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తాయి. వర్షాల కారణంగా 50కి పైగా విమానాలు రద్దయ్యాయి. కొద్దిసేపు రన్‌వే కార్యకలాపాలను సస్పెండ్ చేయగా.. మొత్తం 27 విమానాలను దారి మళ్లించారు. ఆ విమానాలన్నీ హైదరాబాద్, అహ్మదాబాద్, ఇండోర్ వంటి ప్రాంతాల్లో ల్యాండ్ అయ్యాయి. దారి మళ్లించిన విమానాలకు ఆలస్యమైతే అవసరమైన ఏర్పాట్లు చేయడంపై దృష్టి పెడ్తామని ఎయిర్ పోర్టు అధికారులు తెలిపారు.

## డాక్టర్ వైయస్ 75వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన తెల్లం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్బంగా ఘన నివాళులర్పించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు పాత మార్కెట్ నందు డాక్టర్ వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్,ఎండి నవాబ్, పెద్దినేని శ్రీనివాస్,నర్రా రాము,చుక్క సుధాకర్, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, తాళ్ళ రవి కుమార్,బొలిశెట్టి రంగారావు, చింతాడి రామకృష్ణ, భీమవరపు వెంకటరెడ్డి,చెగొండి శ్రీనివాస్,బండారు నాగేశ్వరరావు, హనుమంతరావు,ఓగ్గె రమణ, సీతా,యూత్ నాయకులు గాడి విజయ్,మాచినేని భాను,పుల్లగిరి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుడిని పరామర్శించిన సిఐటియు నాయకులు



మనోహరాబాద్ 08జూలై(ప్రజా గొంతుక)

ప్రమాదానికి గురైన గ్రామపంచాయతీ కార్మికుడిని సిఐటియు నాయకులు పరామర్శించారు.మెదక్ జిల్లా శివంపేట్ మండలం పెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన మహేష్ గత నెల గ్రామంలో ఉన్న వీధి దీపాలను మరమ్మతు చేస్తుండగా అకస్మాత్తుగా స్తంభంపై నుండి కింద పడగా వెన్నపూస విరగడంతో హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ లో చేర్చారు.ఈ విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ కార్మిక సంఘం మెదక్ జిల్లా కార్యదర్శి ఆసిఫ్ వారితో పాటు శ్రీకాంత్,చంద్రయ్యలు హాస్పిటల్ కి వెళ్లి,అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అతను కోలుకునేంత వరకు గ్రామ పంచాయతీ నుండి వేతనం అందించాలని,ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి భేటీ.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

హైదరాబాదులోనిముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి నివాసంలో ఉమ్మడిమహబూబ్నగర్జిల్లాఎమ్మెల్సీచల్లావెంకట్రామిరెడ్డిమర్యాదపూర్వకంగా కలిశారు.అలంపూర్,నియోజకవర్గఅభివృద్ధికొరకుఎమ్మెల్సీచల్లా.వెంకట్రాంరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికివినతిపత్రం,అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ,రాయచూరుఐజ,శాంతినగర్,అలంపూర్,నందికొట్కూరుశ్రీశైలం(అంతర్రాష్ట్రహై వే )4వేలైన్,రోడ్డువేస్తే,బాగుంటుందని జోగులాంబ ఆలయంఅభివృద్ధిఅవుతుందని.మల్లమ్మ కుంట రిజర్వాయర్, వల్లూరు రిజర్వాయర్,అలంపూర్ వాసులకుఆరోగ్యశ్రీఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ జిల్లాలోనిఅన్నికార్పోరేట్ఆసుపత్రులతో సహా ప్రభుత్వసర్వజనవైద్యశాలలోకూడావర్తించేలా.నెట్టెంపాడు 100 ప్యాకేజ్ పై ఇలా పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికివినతిపత్రంఅందజేయడంజరిగినది.ఇటిక్యాలమండలంవల్లూరు గ్రామానికి చెందిన ఇస్మాయిల్ మరియు ఇబ్రహీం కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ 20 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేయాలని (1) షేక్ సమీర్ (18) సంవత్సరాలు (2) షేక్ రిహాన్ (14) ఇస్మాయిల్ ఇద్దరు కుమారులు (3) షేక్అఫ్రిన్(17)సంవత్సరాలు(4)షేక్,నౌషిన్(13)సంవత్సరాలు ఇబ్రహీం కుమార్తెలుఇద్దరుదురదృష్టవశాత్తు కృష్ణా నదిలో స్నానానికివెళ్లిమరణించారు. ముఖ్యమంత్రి నిధిలో ఆ కుటుంబాలకు సాయం అందించాలని చల్లాకోరగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనికి సానుకూలంగాస్పందించారనీఎమ్మెల్సీవెంకట్రామిరెడ్డిమీడియాకుతెలియజేశారు.





## పటాన్చెరువులోని మైత్రి క్రీడమైతానాన్ని సందర్శించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్





ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జూలై 08

పటాన్చెరువు డివిజన్ పరిధిలోని మైత్రి క్రీడా మైదానాన్ని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈరోజు ఉదయం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మైత్రి క్రీడా మైదానం కమిటీ సభ్యులతో కార్పొరేటర్ ముచ్చటించడం జరిగింది వర్షాకాలం సందర్భంగా మైదానంలో ఎక్కడ నీరు నిలవకుండా చూడాలని కార్పొరేటర్ సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రి క్రీడా మైదానం అధ్యక్షులు హనుమంత్ రెడ్డి మాజీ అధ్యక్షులు ఎల్లయ్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన నేత వై.ఎస్



జనం మెచ్చిన నాయకుడు రాజశేఖరుడు
వైఎస్ఆర్ గుండె ఎప్పుడూ పేదలు, రైతుల కోసం తడుస్తుంది
వలిగొండ జులై 8 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలుగు ప్రజల గుండెల్లో కొలువై ఉన్న నేత దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. వైఎస్సార్ జయంతి వేడుకలు వలిగొండ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహానేత, దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆయన సేవలు చిరస్మరణీయమని ప్రతి పేదవాడి గుండెల్లో కొలువై ఉన్న నాయకుడు తన జీవితాంతం ప్రజల సంక్షేమం కొరకై ఆలోచిస్తూ ప్రజల అభ్యున్నతకే పాటుపడి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆరోగ్యశ్రీ లాంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చి పేదలకు మెరుగైన వైద్యం అందేలాగా అన్ని చర్యలు తీసుకొని, పేదవాడికి కార్పొరేట్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యాన్ని అందించిన మహా నేత ఆయన, ప్రతి ఇంట్లో ఒక దేవుడిగా కొలువై యున్నాడు అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు నూతి రమేష్ పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య బోళ్ల శ్రీనివాస్ యుగంధర్ రెడ్డి పబ్బు ఉపేందర్ బోస్ కాసుల వెంకన్న బత్తిని లింగయ్య చిలుకూరి సత్తిరెడ్డి సురేందర్.కాటా శౌరి. ఎమ్మె లింగస్వామి దైవాదినం ఎల్లంకి రాజు..తదితరులు పాల్గొన్నారు

## ఆక్రమణదారుల పట్ల రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు ఆక్రమణకు గురైన కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ భూమిని కాపాడాలని ఆలయ కమిటీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండ కౌశిక్ మాట్లాడుతూ చర్లలో ప్రభుత్వ భూములు ఆక్రమించడం పరిపాటిగా మారిందని సర్వసాధారణమైన విషయం అయిందని అన్నాడు.ఎందుకు కారణం ఆక్రమణదారుల పట్ల రెవెన్యూ అధికారుల అన్నారు.గత 30 ఏళ్ళుగా కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ప్రబుద్ధులు ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని.ఇప్పటికైనా అధికారులు స్పందించాలని ఆక్రమణకు గురైన కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకొని ఆలయ కమిటీకి అప్పగించాలని కోరారు.అక్రమంగా ప్రభుత్వ భూమిలో నిర్మించిన కట్టడాలను తొలగించాలనీ అన్నారు ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలనీ అన్నారు.చర్ల పంచాయతీ వారు ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ను రద్దు చేయాలనీ అన్నారు.ప్రజలు కన్యకా పరమేశ్వరి దేవి భక్తులు మేధావులు అందరూ మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సెక్రటరీ నంబూరి శ్రీనివాసరావు.ప్రెసిడెంట్ బి శ్రీనివాసరావు.ఆలయ కమిటీ సభ్యులు గాదంశెట్టి నరసింహారావు.జి.రమేష్ చిరునవ్వుల కృష్ణార్జునరావు.గాదంశెట్టి కిరణ్ కుమార్.రేపాక వాసు. సునీల్.గాదం సెట్టి కిషోర్.రాజేష్.రఘు బాబు.ప్రదీప్. సృజన్ కుమార్.కిరణ్.విజయ్.సుధీర్. శ్రీనివాస్.ప్రశాంత్.లక్ష్మి శాంత. తదితరులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ్ రథోత్సవం, పలు సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ రఘునందన్ రావ్





భారిగా భక్తజన సమక్షంలో రథంపై ఊరేగిన పూరి జగన్నాథ్
ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 08

పూరి జగన్నాథ్ స్వామి రథోత్సవం సందర్బంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావ్ హాజరై పలు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.బొల్లారం మున్సిపల్ వైస్సార్ కాలనీలోని పూరి జగన్నాథ్ దేవాలయం పూరి జగన్నాథ్ స్వామి రథోత్సవాల్లో భాగంగా ఆదివారం తెల్లవారుజామున అత్యంత కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. స్వామివారి దివ్య మంగళ రథోత్సవాన్ని ఆలయ ప్రాంగణం నుండి సర్వీస్ రోడ్ వైపు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారి భక్తజన సమక్షంలో పూరి జగన్నాథ్ రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా నిర్వహించిన పూరి జగన్నాథ్ రథోత్సవ ఉత్సవంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావ్ తో కలిసి బొల్లారం మున్సిపల్ బీజేపీ నాయకులు పూరి జగన్నాథ్ స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు కేజెఆర్ ఆనంద్ కృష్ణ రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి టీ. మేఘన రెడ్డి, సంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి డి. ప్రవం

## జనం మెచ్చిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి



ఎమ్మెల్యే కుంభమ అనిల్ కుమార్ రెడ్డి
భువనగిరి జూలై 8 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి జిల్లా కేంద్రంలో దివంగత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 75వ.జయంతి సందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జనం మెచ్చిన నాయకుడని అన్నారు ఉచిత విద్యుత్తు ఆరోగ్యశ్రీ ఇలాంటి పథకాలు ప్రజల గుండెల్లో నిలిచాయన్నారు. తన జీవితాంతం ప్రజల సంక్షేమం కొరకై ఆలోచిస్తూ ప్రజల అభివృద్ధికి పాటుపడి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప మహానీయుడు అని అన్నారు

## మరచిపోలేని మహానేత మాజీ సీఎం వైయస్సార్ 75వ జయంతి వేడుకలను జరుపుకున్నారు ఎన్ఎంఆర్ యువసేన నీలం మధు ముదిరాజ్

ప్రజా గొంతుక ప్రతినిధి వినోద్ కుమార్ జులై 08





సంక్షేమంలో తనకు తానే సాటి అంటూ ప్రజలందరికీ అభివృద్ధి పలాలు అందించిన మరిచిపోలేని మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కంటెస్టెంట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామంలో ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. సంక్షేమ సారథిగా ప్రజలకు అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్ కే దక్కుతుందన్నారు. రైతన్నలు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మి ఉచిత విద్యుత్ని ప్రవేశపెట్టడంతోపాటు ఒకే దఫా రుణమాఫీ చేయడమే కాకుండా సాగునీటి రంగాన్ని బలోపేతం చేశారన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించారన్నారు. పేద విద్యార్థులకు ఫీజ్ రీ ఎంబర్స్మెంట్ ప్రవేశ పెట్టి ఉన్నత విద్య కలను సాకారం చేశారన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే నేటికి కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు డబల్ బెడ్ రూమ్ లలో సెప్టిక్ ట్యాంక్ సి.సి రోడ్లు ఏర్పాటు చేయాలి

**ఎమ్ ఆర్ ఓ కార్యాలయము ముందు ధర్నా**



ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి

ఆత్మకూరు మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ లలో బహిర్భూమికి వసతులు లేవని వెంటనే సెప్టిక్ ట్యాంకర్ నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గురువారం రోజున ఆత్మకూరు మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ లలో ఉన్న సమస్యలను సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా పర్యటించి అక్కడ నివాసం ఉంటున్న వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వేముల భిక్షం మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న మహిళలు బహిర్భూమికి వెళ్ళడం కోసం పాతకాలం పద్ధతులలో చెట్లు వెతుక్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కనీసం సెప్టిక్ ట్యాంకులు, సి.సి రోడ్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజీ నిర్మించడం కనీస బాధ్యతని అయినా ప్రభుత్వాలు విస్మరిచ్చాయని .కరెంట్ తీగలను ఇంటికి కిటికీలకు ఆనుకునే పద్ధతులు నిర్మాణం చేశారని ఫలితంగా వర్షాకాలంలో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉన్నదని తెలియజేశారు .ఇంటికి కిటికీల ప్రేమలున్నాయి తప్ప గ్లాస్ లు గానీ,చెక్కలు గాని లేవని రాత్రి వేళలో అన్నం ప్లేట్లలో పురుగులు నిండుతున్నాయని నివాసం వుంటున్నవారు ఇబ్బందుల పడుతున్నారని తెలియజేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఆర్ ఐ మల్లికార్జున్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి వినతి పత్రం కలెక్టర్ గారికి పంపివ్వగలరని విజ్ఞతి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, గర్దాసు బాలయ్య, రచ్చ రమేష్, ఆవుల సారమ్మ, వనం అలివేల, మాండ సంతోష, గంధంల రజిత, ఆవుల యాదయ్య, ఎండి అనిష్ప, ఆవుల రాజమ్మ, జిడ్డి నాగమణి, ఎద్దు సురేష్, ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



## తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తను సన్మానం చేసిన జర్నలిస్ట్ యూనియన్



ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తాను తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా నరేంద్ర గుప్తా మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందు ఉంటానని, అలాగే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజా సమస్యలపై ఎల్లప్పుడూ పోరాడే జర్నలిస్టులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు,ఈ కార్యక్రమంలో ఎండిఓ నిరంజన్ వలి,టీజేయు గౌరవ అధ్యక్షుడు నోముల రవీందర్ రెడ్డి, టిజేయు మండల అధ్యక్షులు గద్దం నాగరాజు,టిజేయు టీజేయు మండల ఉపాధ్యక్షుడు ఎస్.కె అజిత్,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్,టిజేయు మండల కార్యదర్శి మేడి శ్రీనివాస్,టీజేయు సహాయ కార్యదర్శి పానుగంటి బాలగంగాధర్,టీజేయు కోశాధికారి కట్టెకోల రమేష్,టిజేయు మండల కార్యవర్గ సభ్యురాలు దంతూరి సుమలత,గుర్రం సురేష్ తదితరులు పాల్గొన్నారు,

## వైయస్సార్ 75 వ జయంతి ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా.రామకృష్ణాపూర్ పట్టణములో సోమవారం.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్. రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముందుగా వైయస్సార్. చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు పల్లె రాజు , టి.పిసిసి. కార్యదర్శి పిన్నంటీ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గత 2024 లో రాష్ట్ర వ్యాప్తంగా 1600 వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మరల 2009 లో ఒంటరిగా పోటీ చేసి ప్రభుత్వాన్ని తెచ్చినా ఘనత వై ఎస్ దే అని అట్టి పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను తెలుసుకొన్న అంశాలను ముఖ్యమంత్రి కాగానే రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్, పేదలకు కుటుంబలకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం ,అలాగే కార్పొరేట్ విద్య చదవ లేని పేద విద్యార్థులకు ఫీజ్రియంబర్స్ మెంట్ ద్వారా ఉచిత విద్యను అందించరాని అలాగే పేదలకు ఉపాది హామీ పని కల్పిస్తూ , రేషన్ కార్డులు , పించన్లు, జీవన ఉపాధి కొరకు ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు ప్రభుత్వ నుండి కార్పొరేషన్ ద్వారా రాయితీలు అందించిన మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రతినిధి ఓడ్నాల శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు గోపు రాజం , పలిగిరి కనకరాజు ,కనకం వెంకటేశ్వర్లు , బింగి శివ కిరణ్ ,ఎర్రబెల్లి రాజేష్ , అఫ్జల్ లాడెన్ , మారపల్లి రాజయ్య , బుడిగా శ్రీనివాస్ , పల్లె దినేష్ , మల్లేష్ ,ముత్తయ్య , మహిళ నాయకురాల్లు శారద , దీపా ,కమల తదితరులు పాల్గొన్నారు



## నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్య

ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి




ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కృష్ణయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు అలాగే మండల కేంద్రంలో మరియు మండల పరిసరాల ప్రాంత గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి,సైబర్ నేరాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలి, వాహనదారులు మైనర్లకు వెహికిల్స్ ఇచ్చి రోడ్ల మీదికి పంపిస్తే బైకు యజమానిపై చర్యలు తప్పవు, ముఖ్యంగా యువత గంజాయి కి బానిస కావద్దని నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులకు దూరంగా ఉండాలి అని యువతను కోరారు,ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలి ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు,యాకూబ్,నరేందర్, హుస్సేన్,శీను,రామచందర్,లక్ష్మణ్, ఆంజనేయులు,విజయ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## ఘనంగా వైయస్సార్ 75వ జయంతి



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పరిష్కరించుకొని షాపూర్ నగర్ చౌరస్తాలో వైయస్సార్ విగ్రహానికి పూల వేసి నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఫీజ్ రీయింబర్స్మెంట్,ఉచిత విద్యుత్తు వంటి గొప్ప పథకాలను మహానేత వైఎస్ఆర్ ప్రవేశపెట్టన్నారు. రెండు రాష్ట్రాల ప్రజలు వైఎస్ఆర్ ను ఎప్పటికి తమ గుండెల్లో పెట్టుకుంటారన్నారు . పేదల కోసం పరితపించిన వ్యక్తి వైఎస్ఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ అభిమానులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు , ఎన్ఎస్యుఐ నాయకులు, సేవాదళ్ నాయకులు,ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు, ఐఎన్టీయుసీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి



రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, ఫీజు రియింబర్స్మెంట్, 108 అంబులెన్స్ సేవలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,రైతు రుణమాఫీ లాంటి మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి తెలుగు ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మరపురాని మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, పిఎ సి ఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరక్టర్ ఎగ్గిడి యాదగిరి, బీసీ సెల్ మండల అద్యక్షులు కట్టెకోల హన్మంతు,తాజా మాజీ మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, ఫిషరీస్ కార్పొరేషన్ మండల ఛైర్మెన్ ఎద్దు వెంకన్న, ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి ఎలగందుల మహేష్,యూత్ కాంగ్రెస్ పట్టణ అద్యక్షులు గుండెగాని కిరణ్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ మండల అద్యక్షులు యాస సుభాష్ రెడ్డి, నాయకులు మాలి శంకర్ రెడ్డి,ఉడుతల నరేష్, బత్తిని యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## బాల కార్మికుల నిర్మూలనేది..?




రోడ్లపై తిరుగుతున్న చిన్నారులు, బాలల పరిరక్షణ కమిటీలెక్కడ..?
పట్టించుకొని అధికారులు%ొ% పనిలో బాలకార్మికులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- బాల కార్మికులను పని పెట్టుకుంటే చర్యలు తప్పవు%ొ% బాలల హక్కులను పరిరక్షించాలని అధికారులు పదేపదే చెబుతుంటారు.కాని వస్తావిక రూపం దీనికి భిన్నంగా ఉంది. బాలల దినోత్సవం, ఇతర కార్యక్రమాల్లో తప్ప మిగిత సమయాల్లో వారి గురించి పట్టించుకునే వారే లేరని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. బాలల హక్కుల కోసం ప్రత్యేకంగా బాలల పరిరక్షణ సమితి జిల్లాలో పని చేస్తుంది. అడపదడప దాడులు నిర్వహించి, బాల కార్మికులను నిర్మూలిస్తున్నామని, పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని తూతూ మంత్రంగా హెచ్చరిస్తున్నారే తప్ప కఠినంగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు లేకపోలేదు. నిత్యం కార్మిక శాఖ, బాలల పరిరక్షణ సమితి, సీడబ్ల్యూసీ, చైల్డ్లైన్ బాల కార్మికులను గుర్తించి వారిని బడిలో చేర్పించాలి. అదే విధంగా పోలీసులు కూడా బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం ఆపరేషన్ స్మైల్ కూడా చేపడుతున్నారు. ఆపరేషన్ ముస్కాన్ను ఎస్పీ ఆధ్వర్యంలో బాలల రక్షణ కోసం నిర్వహించారు. ఇందులో బాల కార్మికులను గుర్తిస్తున్నప్పటికి పూర్తి స్థాయిలో నిర్మూలించడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బాలల హక్కులు, బాల కార్మికుల నిర్మూలన కోసం ఆయా శాఖలు ప్రత్యేకంగా ఉన్న పోలీసులు లేనిదే వారు కూడా ముందుకు సాగడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నారు. రోడ్లపై తిరుగుతున్న చిన్నారులు..కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో పోషణలో చిన్నారులు రోడ్లపై తిరుగుతున్నారు. చెత్తచెదారాన్ని సేకరిస్తు దాన్ని విక్రయించి ఆదాయం పొందుతున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ప్రతి పట్టణం,మండలలో ప్రస్తుతం బాలకార్మికులు కనిపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో హెూటళ్లు, రోడ్లపై వీరు తిరుగుతున్నారు. నిత్యం అధికారులు వారిని చూసి కూడా చూడనట్టు వ్యవహరిస్తున్నారు. బాలల ప్రత్యేక రోజుల్లోనే అధికారులు వీరి హక్కుల గురించి మాట్లాడి నిర్మూలించే విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.బాలల పరిరక్షణ కమిటిలెక్కడ%ొ?%బాలల హక్కులను పరిరక్షించడానికి ప్రభుత్వం బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసింది. దీంతో పాటు చైల్డ్లైన్ కూడా పని చేస్తుంది. వీరు జిల్లా కేంద్రంలోనే ఉంటున్న ఇక్కడ గల్లీల్లో చెత్త ఎరుకుంటు తిరుగుతున్న బాల కార్మికులు కనిపించడం లేదా అని ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులే పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారని జనాలు అంటున్నారు. పట్టణంలో ఏ కాలనీలో చూసిన బాల కార్మికులు భూజాలకు గొనే సంచులు ధరించి చెత్త ఎరుకుంటు కనిపిస్తారు. ఈ విషయం అధికారులకు తెలిసిన కూడా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కానీ పరిస్థితి. రేపటి దేశ భవిష్యత్తు ఇలా రోడ్లపై తిరుగుతూ ఉంటే అధికారులు ఎం చేస్తున్నారు..? వారి నిర్లక్ష్యం కారణంగా ఆడుకుంటు చదువు కోవాల్సిన వయస్సులో కుటుంబ పోషణ కోసం రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఉంది. ప్రభుత్వాలు ప్రచారానికే చేసే అర్భాటం కన్న వారికి సరైన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ కి ఎంపిక అయిన సరస్వతి విద్యాలయం విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి

ఇటీవల భువనగిరి లో జరిగిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్ లో ఆత్మకూర్(ఎం) మండల కేంద్రానికి చెందిన సరస్వతి విద్యాలయం ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు బూడిద శ్రీ హర్ష %ం/శీ% బూడిద శేఖర్,కోరె మోహిత్ రత్న %ం/శీ% కోరె అశోక్ గార్ల స్టేట్ సెలక్షన్స్ కి ఎంపిక కావడం జరిగింది, వీరు 2024-25 విద్యా సంవత్సరానికి గాను తేదీ 11/07/2024 రోజు హకీం పెట్ స్పోర్ట్స్ స్కూల్ లో జరిగే రాష్ట్ర స్థాయి సెలక్షన్స్ కి హాజరుకానున్నారు.వీరిని పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు గారు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్ గారు ,వైస్ ప్రిన్సిపాల్ కొమెరి శెట్టి ఐలయ్య గారు మరియు ఉపాధ్యాయలు,తోటి విద్యార్థులు తల్లి దండ్రులు అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జలయజ్ఞ ప్రదాత, సంక్షేమ సారధి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004, 2009వ సంవత్సరంలో రెండు పర్యాయాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పరిపాలన అందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. పాదయాత్ర చేసి కేంద్రంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి విశేష కృషి సల్పారని తెలిపారు. అధికారంలో రాగానే ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ చేసి, దేశంలోనే ఆదర్శప్రాయంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కుంభం రాజేందర్, రవి నాయక్, గండూరి రాధిక రమేష్, వేములకొండ పద్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలెబోయి నరసయ్య యాదవ్, గోదల రంగారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి, అరుణ్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూముల ఆక్రమణ ఆపాలని కోరుతూ పి ఓ కు వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండలం కలివేరు గ్రామ ప్రజల పోడు భూముల ఆక్రమణలు ఫారెస్ట్ వారు ఆపాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బృందం ఐటిడిఏ పిఓ ను కలిసి వినతిపత్రం ఇవ్వటం జరిగింది అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు మాట్లాడుతూ కలివేరు గ్రామ ప్రజలు 1980 నుంచి భూమి సాగు చేసుకుంటూ పంటలు పండించుకుంటున్నారు. ఈ సంవత్సరం ఫారెస్ట్ అధికారులు వచ్చి అట్టి భూములను ఆక్రమించుకొని మొక్కలు పెడదామని బెదిరిస్తూన్నారు. సంవత్సరం కూడా ఆ గ్రామస్తులు గింజలు వేసుకున్నారు. ఇప్పుడు ఫారెస్ట్ వారు వచ్చి ఈనెల పదో తారీకు వరకు ఈ భూమి మాకు అప్పజెప్పాలని దాంట్లో ప్రభుత్వం మొక్కలేస్తుందని పేరుతో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇది ఏం పద్ధతి అని అడిగిన నాయకత్వంపై మండల కార్యదర్శి ముసలి సతీష్ పై అక్రమ కేసులు పెట్టడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కలివేరు ప్రజలకి గ్రామ సభలో చేసుకున్న దరఖాస్తులు చేసుకున్నవి అధికారాన్ని కలిసి అనేక పత్రాలు ఉన్నాయి కావున అట్టి భూమి పై కలివేరు ప్రజలకే హక్కులు ఉన్నాయని తెలియజేస్తూ ఐటీడీఏ పీవో కి వివరించి వినతిపత్రం ఇవ్వటం జరిగింది. పి వో వెంటనే డి ఎఫ్ ఓ తోటి మాట్లాడి ఈ సమస్యను తొందరలో పరిష్కరించేటట్టు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరావు. చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు. ఇరప సమ్మక్క. ఆదిలక్ష్మి రాజలక్ష్మి. మంగక్క తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ లో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక జూన్ 8 డివిజన్ ప్రతినిధి సి రందాస్ వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



విద్యార్థి శక్తి జాతీయ శక్తి : ఏ బి వి పిఅఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నగరంలోని పాఠశాల విద్యార్థులు కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని భరతమాత నినాదాలతో తాటి కోల్ %ు% రోడ్ నుండి బస్టాండ్ వరకు ఘనంగా ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కన్వీనర్ ఆవుల సంపత్ మాట్లాడుతూ విద్యార్థి శక్తి - జాతీయ శక్తి అంటూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో ఓం ప్రకాష్ బెహల్ అనే ఒక ప్రొఫెసర్ నలుగురు విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచింది ఏబీవీపీ దేశం కోసం ఎన్నో ఉద్యమాలు చేసింది మన దేశం లోకి అక్రమంగా చొరబడుతున్న బాంగ్లాదేశ్ ఉగ్రవాదులను మనదేశంలో అడుగుపెట్టకుండా చేసింది మరియు ఈ యొక్క భారతదేశాన్ని ఇండియా అని పిలుస్తుండగా ఇది ఇండియా కాదు భారతదేశమంటూ ఏబీవీపీ తెలియజేసింది అంతేకాదు మన దేశంలో ఉన్న కాశ్మీర్ లోని లాల్ చౌక్ లో పాకిస్తాన్ తీవ్రవాదులను ఎదురోడ్డి జాతీయ జెండాని ఎగరవేసిన ఘనత అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ది అని అన్నారు లక్షలాది మంది విద్యార్థులతో క్షణం క్షణం మా కణం కణం భరతమాత కి సమర్పణం అంటూ దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయని మరో ఆర్మీ సైన్యంలా పని చేసే కార్యకర్తలు ఏబీవీపీ కార్యకర్తలు అని అన్నారు తెలంగాణలో జాతీయ జెండా కోసం బలిదానమైన ఏబీవీపీ నాయకుడు ఏచూరి శ్రీనివాస్ మరియు నెల్లూరు లో జరిగిన రాష్ట్ర మహాసభలలో జై తెలంగాణ అనే నినాదంతో ఆ యొక్క నినాదాన్ని ఎజెండాగా పెట్టుకొని తెలంగాణ మరియు ఆంధ్ర ప్రాంతంలో ఏబీవీపీ ప్రత్యేక తెలంగాణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగింది. ఎంతోమంది దేశభక్తి దేయనిష్ట పెంపొందిస్తూ ప్రతి సంవత్సరం ఎంతోమంది కొత్త విద్యార్థులు స్వాగతిస్తూ దేశంలో ఒక స్టూడెంట్ ఆర్మీల తయారు చేసే సంస్థ మన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యలమల గోపీచంద్ నగర కార్యదర్శి లింగాల రాకేష్, నగర జాయింట్ సెక్రెటరీ అంకురి శ్రీకాంత్, ఈశ్వర్, సోషల్ మీడియా యలమల హేమ సుందర్, ఎం కె ఆర్ కళాశాల అధ్యక్షుడు దామోజీ అమితేష్, సైదులు, సిద్దు, భరత్, శివ, మహేందర్, మారుతి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ వీరాభిమాని ఎండీ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో



ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుక
వైఎస్ ఆర్ జయంతి సందర్భంగా మొక్కలు నాటిన వీరాభిమాని

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ఖమ్మం క్రాస్ రోడ్ లోని వైఎస్సార్ వీరాభిమాని ఎండీ సాజిద్ ఖాన్ ఆధ్వర్యంలో ఆయన ఇంటి ఆవరణంలో వై,ఎస్, రాజశేఖర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జల యజ్ఞం ప్రదాత గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా రెండు పర్యాయాలు గెలుపొందారని 2009 సంవత్సరం లో హెలికాప్టర్ ప్రమాదంలో అకాల మరణం చెందారని. అయినా నేటికీ ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజల్లో చెరగని ముద్ర వేసి చిరస్థాయిగా నిలిచి అభివృద్ధికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. వైఎస్ఆర్ హయాంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేసి, ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్ లు కల్పించి పెద్దపీటవేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ అభిమానులు ఉప్పుల మధు, మీసాల ప్రసాద్, బొజ్జ విజయ్, గోరుగంటి దేవేందర్, పిడమర్తి ఉపేందర్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు



# వైఎస్ఆర్ జయంతి వేడుకలి

ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి



ఆత్మకూరు మండల కేంద్రం సరస్వతి విద్యాలయంలో
దివంగత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తొర్ర విష్ణు మరియు పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య గార్లు మాట్లాడుతూ వారు మన రాష్ట్రానికి చేసిన సేవలను తలుచుకుంటూ పిల్లలకు ఆయన యొక్క గొప్పతనం గురించి వివరించారు . అదేవిధంగా పేద విద్యార్థి అయిన రాగిరు అరుణ్ కుమార్ కు నూతన వస్త్రాలు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూడిద శేఖర్ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య, సుధాకర్, విష్ణు, యాసిన్, లలిత, సంతోష, మహేశ్వరి, మాధవి, సంధ్య,ఆదర్శ,శైలజ, కృష్ణ వేణి, గంగా, మాధవి తదితరులుపాల్గొన్నారు .

# వృధా ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న సేవాలాల్ బంజారా సంఘం నాయకులు మహేష్ నాయక్



ప్రజా గొంతుక జూన్ 8 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

సేవాలాల్ బంజారా సంఘం నాయకులు మహేష్ నాయక్దేవరకొండ పట్టణంలో వృధా ఆశ్రమంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు సేవలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందు నాయక్ పాల్గొని సేవాలాల్ బంజారా సంఘం నాయకులు మహేష్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నా ఇంట్లో ఉన్న అమ్మ నాన్న తర్వాత వృధా ఆశ్రమంలో మా అమ్మల ఆశీర్వాదం తీసుకోవడానికి ప్రతి సంవత్సరం నా వంతుగా ఉడత భక్తితో వాళ్లతో ముచ్చటించి పండ్లు బ్రెడ్ కావాల్సిన సదుపాయాలు ఇప్పించి కాసేపు సరదాగా వాళ్లతో మాట్లాడి నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో సంధ్య రెడ్డి ఝాన్సీ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్లేష్ నాయక్ ఆంగోత్ గణేష్ నాయక్ నవీన్ నాయక్ నాగేందర్ నాయక్ సేవాలాల్ బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మంథని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఘనంగా వైఎస్సార్ జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 8

మనందరి ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహార మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని లోని క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. నాయకులు మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ పెంద్రూ రమ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం,మాట్లాడుతూ...పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి 2004లో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉచిత విద్యుత్ ఫైల్ మీద సంతకం చేసి ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత రాజశేఖర్ రెడ్డి దే అని ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చిన ఘనత, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం ఫీజ్ రియంబర్స్మెంట్ ద్వారా ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించేందుకు కృషి చేయడం జరిగిందని 108 ద్వారా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయాన్ని అందించడం జరిగిందని జల యజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టులను శంకుస్థాపన చేయడం జరిగిందని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి అనగారిన వర్గాలకు ఎంతో మేలు చేయడం జరిగిందని తెలిపారు. ఆ మహనీయుడి ఆశయ సాధనలో శ్రీధర్ బాబు నాయకత్వంలో మంథని ప్రాంత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ మస్కుల సురేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుదుల వెంకన్న,జిల్లా కార్యదర్శి ఉదరి శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్ల నాగరాజు, కౌన్సిలర్లు నక్క శంకర్,పాపారావు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు ఆర్ల నారాయణ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గొల్లపెల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎరుకల సురేష్, బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్ నాయకులు తోకల మల్లేష్,జనగామ సడవాలి, మంథని శ్రీనివాస్,పొరండ్ల రంజిత్ కుమార్,రాం రాజశేఖర్, బూడిద రమేష్,నాగుల రాజయ్య,ఆకుల శ్రీనివాస్,రొడ్డా రాజేశ్వర్,కూర కోటేష్,మంథని వేణు,సతీష్,అంకుస్, కావేటి సమ్మయ్య,మద్దెల రవి,గుడెపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మా స్థలం మాకు ఇప్పించండి



కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు అందజేసిన బాధితులు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మా స్థలం మాకు ఇప్పించాలని సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలకేంద్రానికి చెందిన చింతలచెరువు బాబు, చింతలచెరువు కౌసల్య, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి లో భాగంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ను కలిసి దరఖాస్తు అందజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి గరిడేపల్లి మండల కేంద్రంలో మా తండ్రి చింతలచెరువు పారిజాతం మూడు గంటల స్థలంలో సుమారు 40 సంవత్సరాలు గా నివాసం ఉంటూ చెప్పులు కుట్టుకుంటూ జీవనానికి కొనసాగిస్తున్నారని మా తండ్రి 2012 సంవత్సరంలో చనిపోవడంతో కుమారునిగా ఇదే వృత్తిని కొనసాగిస్తున్నాని, ఇటీవల కాలంలో కొందరు వ్యక్తులు కలిసి తమ భూమిని కబ్జా చేసి తమను అన్యాయానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆస్తులు తమకు లేవని చెప్పులు కుట్టుకోని జీవనం కొనసాగిస్తున్న తమ కుటుంబానికి జిల్లా కలెక్టర్ స్పందించి తమ కు న్యాయం చేయాలని కోరారు.

## మాదిగ ఉద్యమ వీరుని అవార్డు

# అందుకున్న పల్లెటి లక్ష్మణ్ మాదిగ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి జరిగిన మాదిగ దండోరా 30 సంవత్సరాల ఆవిర్భావ సదస్సులో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ చేతుల మీదగ్గా మాదిగ ఉద్యమ వీరుని అవార్డును ఎమ్మార్పీఎస్ తెలంగాణ సూర్యాపేట జిల్లా అధ్యక్షులువల్లేటి లక్ష్మణ్ మాదిగ అందుకున్నారు. మాదిగ దండోరా ఉద్యమంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధనకై ఉద్యమాన్ని ముందుకుని తీసుకెళ్లినందుకు మలిదశ ఉద్యమ కాలంలో మేడి పాపన్న గారి నాయకత్వంలో మాదిగల హక్కులకై ఎన్నో ఉద్యమాలు చేయడం జరిగింది ఈ ఉద్యమంలో నా వంతు బాధ్యతగా వేను తిరిగి చూడకుండా మాదిగల కోసం పోరాటం చేయడం. ఢిల్లీ లో జంతర్ మంతర్ లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం ధర్నాలో పాల్గొని మాదిగలకు వర్గీకరణ జరిగితేనే మాదిగలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. గొంతు ఎత్తడం జరిగింది మాదిగల పోరాటంలో ముందుంటారని ఏబిసిడి వర్గీకరణ సాధించేవరకు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో ఉద్యమం ముందుకు వెళుతుందని చెప్పారు. 30 సంవత్సరాలు ఉద్యమంలో వర్గీకరణ కోసం అమరులైన మాదిగల సాక్షిగా ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ సాధించే వరకు పోరాడతామనితెలిపారు. అవార్డు రావడానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులకు సూర్యాపేట జిల్లాలో ఉన్న రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చింతా బాబు మాదిగ కి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జ్ లకు మండల అధ్యక్షులకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. వీరందరి సహకారంతోనే మాదిగ ఉద్యమ వీరుని అవార్డు ను అందుకున్నట్లు పేర్కొన్నారు.



## జర్నలిస్ట్ విష్ణు దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి సోదరుడు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పత్తి విష్ణువర్ధన్ రెడ్డి దశదిన కర్మలను పురస్కరించుకొని మానకొండూరు కాంగ్రెస్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ... హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ సోమవారం రోజున జమ్మికుంట లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు.జర్నలిస్టు పత్తి విష్ణువర్ధన్ రెడ్డి దశదినకర్మలను పి.సి.సి.మెంబర్ పత్తి కృష్ణా రెడ్డి నిర్వహించగా.. ఇట్టి కార్యక్రమానికి కవ్వంపల్లి సత్యనారాయణ. వోడితల ప్రణవ్ మరియు కాంగ్రెస్ నాయకులు కర్యర్తలతో కలిసి విష్ణు వర్ధన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభతిని తెలియ జేశారు.హుజురాబాద్ నియోజకవర్గంలోని పలు గ్రామాలు నుండి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కర్య కర్తలు,కార్యక్రమానికి హాజరయ్యారు.

## కాల్వసుజాతకుహృదయపూర్వక, శుభాకాంక్షలు తెలియజేసిన... గాయత్రి శ్రీనివాసులు.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.



తెలంగాణరాష్ట్రఆర్యవైశ్య,కార్పొరేషన్,ఛైర్,పర్సన్ గా నియమితులైన కాల్వ సుజాత (అక్క)కి హృదయపూర్వక,శు భా కాంక్షలు తెలియజేసిన, శాంతినగర్ వాసవి క్లబ్ మాజీఅధ్యక్షులు,గాయత్రి శ్రీనివాసులు.గాయత్రి శ్రీనివాసులు, మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు శాంతినగర్

## స్వీట్ హౌస్ అండ్ బేకరీ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన మంథని కాంగ్రెస్ నాయకులు



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 8

సూరయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మంథని ఎంట్రన్స్ వద్ద ఉన్న నమో వెంకటేశాయ స్వీట్స్ అండ్ బేకరీ పేరుకే ముఖద్వారం హంగులతో, నడిపిస్తూ బేకరీ ఐటమ్స్ తయారు చేసే కేకులు, బేకరీ పదార్థంలో మరియు స్వీట్స్ తయారు చేసే కేంద్రం పక్కనే మరుగుదొడ్లు, మూత్రశాలలు మరియు పెట్రోల్ పంపు పక్కనే ఉన్న మరుగుదొడ్లు మూత్రశాలలు ఉండడం వలన ఈగలు దోమలు బేకరీ పదార్థాలపై వాలుతున్నందున , బేకరీ పదార్థంలో స్వీట్స్ తింటున్న వారికి తెలియక పోవడం వల్ల అనేకమైన వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది. అంతేకాకుండా పెట్రోల్ పంపు దగ్గరలో బట్టి కారా?నా ఉండటం వల్ల భారి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. దీనిపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదులో మాచిడి రవితేజ గౌడ్ డివిజన్ బీసీ సెల్ అధ్యక్షులు. కెక్కర్ల సందీప్ డివిజన్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, మంథని సురేష్ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి, వేల్పుల రాజయ్య బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, టి రాజు, లైసెట్టి రాజు, విశ్వనాథ్ పాల్గొన్నారు




## ఆర్మీ రంగం లో విశిష్ఠ సేవలు అందించిన మధుసూదన్ చౌదరి కి రెండు డాక్టరేట్లు పురస్కారాలు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం






కృషీ ఉంటే మనుషులు ఋషులు అవుతారు, మహా పురుషులవుతారు, అన్నాడు, ఆనాడు ఓ మహాకవి. ఈ మానవుడే అక్షర సత్యం చేస్తున్నాడు,ఈ రోజులలో విషయానికి వస్తే ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నార%శీ% గ్రామానికీ చెందిన ఇండియన్ ఆర్మీ మాజీ సైనికుడు గుండా మదు సూదన్ చౌదరి. బారత ఆర్మీ రంగం లో 20 సంవత్సరాలు అత్యంత క్లిష్ట మైన వాతావరణ పరిస్థితుల్లో దేశ సేవలు అందించి, ఒక పక్క ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తునే ఆర్మీ లో ఉన్నత చదువులు చదివి, ఆఫీసర్ కేడర్ గా ప్రమోషన్ పొంది, కార్గిల్ హీరో గోపయ్య సాబ్ స్టేటుయి కలల సంతోష్ బాబు స్టేట్ యూ,అలాగే 100, అడుగుల ఇండియా ప్లాజా, నిర్మించటంలో, భాగ్యస్వాము అయ్యాడు. అనేక ఆర్మీ ప్రాజెక్ట్స్ ని తన మేధో శక్తి తోటి రూపొందించి విజయవంతం గా అమలు చేసిన ఘనత గుండా మధు సూదన్ చౌదరి కి దక్కింది. ఉద్యోగ విరమణ పొందిన కూడా, విశ్రాంతి తీసుకోకుండా తన లాంటి మాజి సైనిక కుటుంబాలకు అండగా ఉంటూ వారి కష్టాలను తీరుస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సైనిక కుటుంబాలకు చేస్తున్న సేవలకు గాను ఎన్నో అవార్డులు అందుకోవటం జరిగింది. తాజా గా మరోసారి డాక్టరేట్, పొంది గ్రామ యువకులకు ఆదర్శ వంతగా, నిలిచి తను పుట్టిన ఊరికే గర్వ కారణం అయ్యాడు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన గుండా మధు. చిన్న నాటి నుండి కూడా ఒక చక్కటి నడవడిక తో ఒక మంచి ఉన్నత మైన వ్యక్తిత్వాన్ని కలిగి, ఉండటం, నిత్యం సమాజానికి తన వంతు ఎంతో కొంత చేయాలి అనే తపన ఉండటం. వల్ల ఇది సాధ్యం ఐనది అని మదు స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నో కష్టాలు మరెన్నో అవమానాలు ఎదుర్కొన్నాను అని తెలియ జేశారు. తాను పొందిన ఈ గౌరవ డాక్టరేట్ ను తన గ్రామ ప్రజలకు అంకితం చేస్తున్నాను అని మదు తెలిపారు. యువకులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదివి పుట్టిన గడ్డ ఋణం తీర్చు కొవాలని పిలుపు నిచ్చారు.

## జమ్మికుంటలో మావోయిస్టు మాజీ నేత కిడ్నాప్ కలకలం.

తెల్లవారుజామున టాటా సుమోలో వచ్చి అపహరణ! ఇది పోలీసుల పనేనా!?

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో మావోయిస్టు మాజీ నేతను గుర్తు తెలయని వ్యక్తులు తెల్లవారుజామున టాటా సుమోలో వచ్చి అపహరించుకు వెళ్లడం హుజురాబాద్ ప్రాంతంలో సంచలనం కలిగిస్తుంది. అయితే ఇది పోలీసుల పనేనా!? అనే అనుమానం కలుగుతుంది. బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జమ్మికుంట పట్టణంలో సోమవారం ఉదయం మావోయిస్టు మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎండి హుస్సేన్ ఆలియాస్ రమాకాంత్ నీ గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారు. కుటుంబ సభ్యులకు ఇలాంటి సమాచారం ఇవ్వకుండా స్థానిక పోలీసులకు ఎలాంటి సమాచారం లేకుండానే గుర్తుతెలియని వ్యక్తులు మూతికి మాస్కులు ధరించి టాటా సుమోలో వచ్చి బలవంతంగా ఎక్కించుకొని వెళ్లారు. వచ్చిన వ్యక్తులు పోలీసుల లేదా మాజీ మావోయిస్టుల లేదా ఇంకెవరైనా నా అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.కుటుంబ సభ్యుల ఆందోళనకుటుంబ సభ్యుల కళ్ళు ఎదుటనే గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఎండి హుస్సేన్ ను టాటా సుమోలో కిడ్నాప్ చేయడంతో కుటుంబ సభ్యుల ఆందోళన చెందుతున్నారు. ఎవరు వారు, ఎక్కడివారు.. ఎందుకోసం కిడ్నాప్ చేశారో తెలియక, ఎప్పుడు ఏ వార్త వినాల్సి వస్తుందోనని ఆయన కుటుంబ సభ్యులు భయాందోళన చెందుతున్నారు.పౌరహక్కుల సంఘం ఖండన!జమ్మికుంట పట్టణంలో తెల్లవారుజామున పోలీసులు సామాజిక కార్యకర్త రచయిత ఎండి హుస్సేన్ అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏ ప్రాంత పోలీసులు అని చెప్పకుండా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఈరోజు తెల్లవారుజామున టాటా సుమోలో తీసుకెళ్లినట్టు పౌరహక్కుల సంఘంకి తెలియ వచ్చిందని, ఎండి హుస్సేన్ కు ఎలాంటి ప్రాణాహని తలపెట్టకుండా బేషరతుగా విడుదల చేయాలనిపౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ నారాయణరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామంలో తెలంగాణ అంబెద్కర్ సంఘం ఆధ్వర్యంలో దదాపు 150 మందికి ఉచితంగా కూరగాయాల విత్తనాలను పంపిణి చేశార ఇరు రాష్ట్రాలలో కూరగాయల ధరలు కొండెక్కుతున్న విషయం తెలిసిందే ఈ సంధర్భంగా అలంఖానిపేట గ్రామంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొమ్ము కార్తీక్, ఆలోచన మేరకు ఉచితంగా కూరగాయల విత్తనాలను సరఫరా చేసి గొప్పతనాన్ని చాటుకున్నారు ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పేద, మద్య తరగతి కుటుంబాలు కూరగాయలు కొనలేనిస్థితిలో ఉన్నాయని, ప్రతి ఇంటికి కూరగాయల విత్తనాలను సరఫరా చేయడం వలన వారికున్న ఇంటి ఆవరణంలో తాజా ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవచ్చని, వారి కుటుంబ అవసరాలకు కొంత ఖర్చు తగ్గించుకోవచ్చని , తాజాగా మన ఇంటి ఆవరణంలో పండించిన కూరగాయలను తినడం ద్వారా ఆనరోగ్య సమస్యలు రావని అన్నారు, సేంద్రియ ఎరువుల సహాయంతో కూరగాయలను పండిస్తే ఆరోగ్యానికి చాల లాబాలున్నాయని, మార్కెట్లో కొనే కూరగాయలు ఫెర్టిలైజర్ సహాయంతో పండిస్తున్నారని, వాటికి ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గడ్డం వెంకటేష్, దంతాల సల్మాన్ రాజ్, దంతాల అశోక్, కొమ్ము శ్రవణ్, దంతాల శ్రీకాంత్, సౌరపు అనిల్, సౌరపు రాజు, గడ్డం సింహాద్రి, మనుబోతుల శ్రీనివాస్, జల్లె దేవేందర్, జల్లె భాను, గడ్డం చరణ్, తదితరులు ఉన్నారు.

## వై.ఎస్.అర్ స్ఫూర్తితో ముందుకు సాగుదాం..



ఎన్ఎస్యుఐ ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్.
ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

దివంగత నేత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా గాజులరామారం సర్కిల్ లో ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కులమతాలకు అతీతంగా ప్రాంతాలకు అతీతంగా మెచ్చిన మహా నాయకుడని పేద ప్రజల గుండెల్లో ఆయన ప్రవేశపెట్టిన పథకాలు పావలా వడ్డీ, రైతు రుణ మాఫీ, ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ లాంటివి చిరస్థాయిగా నిలిచిపోయాయని, కాంగ్రెస్ పార్టీని ఏకధాటిగా నడిపించిన మహా నాయకుడు అయన అని స్మరించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి మరో వైఎస్ఆర్ అవుతారని తెలియజేశారు.

## ఘనంగా వై.ఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన యువజన కాంగ్రెస్ నాయకులు వై.ఎస్.ఆర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ వై.ఎస్.ఆర్ ఆశయాలు కొనసాగిస్తాం: హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ నియోజకవర్గంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి శివారులో ఉన్నటువంటి వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వై.ఎస్.ఆర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసి, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్ ప్యాకెట్స్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది.తదానంతరం యువజన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకం చేరిందని, నిరుపేద కుటుంబంలో పుట్టినటువంటి విద్యార్థి ఉన్నత చదువులు చదువుకోవాలనే కోరికను ఫీజు రీయింబర్స్మెంట్ పథకం ప్రవేశపెట్టి వారి కలలను నిజం చేసి నిరుపేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చినటువంటి ఘనత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి దని, ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎన్నో ప్రాణాలకు ఊపిరి పోసిన మహనీయుడు వై. ఎస్.ఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సందమల్ల నరేష్, టేకుల శ్రవన్, పర్లపెల్లి నాగరాజు, జంగ అనిల్, చల్లూరి విష్ణువర్ధన్, ముక్క రవితేజ, సాయితేజ, బాలు రాజేష్, నాగరాజు, అజయ్, శ్రీధర్, కార్తీకేయ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపదాలు 4 వ ఆత్మీయ సమ్మేళనం



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 8

శ్రీపదాలు 4 వ వార్షికోత్సవం ఆత్మీయ సమ్మేళనం వేద నవల శ్రీపదాలు సంపుటాలు ఆవిష్కరణ సభ ఆదివారం రాత్రి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని శ్రీపదాలు రూపకర్త అనూశ్రీ వాట్సాప్ బృందం ప్రధాన అడ్మిన్ రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామలాల్ ప్రసాద్, విశిష్ట అతిథిగా అనిశెట్టి రజిత ( ప్ర .ర .వే జాతీయ అధ్యక్షురాలు ), విశిష్ట అతిథి గా దాస్యం లక్ష్మయ్య, గౌరవ అతిథిగా ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, ఆత్మీయ అతిథిగా డా. పెంట రాజేశ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలు మూలల నుండేగాక , విజయవాడ , కడప నుండి కూడా సభ్యులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా కువైట్ లో పనిచేస్తున్న ఇంజనీర్ కటారి రామమోహన్ , ఖతార్ దేశంలో ప్రాజెక్ట్ ఇంజినీరుగా పనిచేస్తున్న మంథని వాసి రామడుగు వేణుగోపాల్ ఈ కార్యక్రమానికి వాఖ్యాత గా ఉన్నారు. ఆయనను శ్రీపద సితారగా సత్కరించి సన్మానించారు. అనూశ్రీ రచించిన వేద నవల తో పాటుగా దార స్నేహలత, సొతుకు రత్న జానకి, ఎలిగేటి శ్రీలత, వేముల వరలక్ష్మి, పోతుల ఉమాదేవి తమ శ్రీపదాలతో తాము ముద్రించిన పుస్తకాలను అథితుల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు, ఆత్మీయ సమ్మేళనాలు అనేకం జరగాలని సాహిత్యాభిమానులు ఆశిస్తున్నారు.

## మండలంలో ఘనంగా ఎమ్మెల్యే జారె జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక జులై 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఆశ్రమ పాఠశాలలో ఎమ్మెల్యే జారి ఆదినారాయణ పుట్టినరోజు పురస్కరించుకుని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ.అనంతరం వారి సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,జననేత డాక్టర్ వై యస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే గారి పుట్టినరోజు వేడుకలను ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానంలో పాల్గొన్న వారికి పళ్ళు,జ్యూసులు అందించి వారిని అభిమానించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఈ కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 19వ వార్డు ఊర చెరువు పక్కన సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శంకుస్థాపన చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## అమ్మా సేవాసదనం లో ఎమ్మెల్యే జారె జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక జులై 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పుట్టినరోజు సందర్భంగా అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నాయకులు,అభిమానులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రధాన సెంటర్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వై యస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి మండల నాయకులతో కలసి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆ తరువాత అమ్మా సేవాసదనం



లో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఆశ్రయం పొందుతున్న వృద్ధుల మధ్యలో జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారి తో ఆప్యాయంగా గడుపుతూ నిర్వాహకుల ద్వారా ఆశ్రమం యొక్క కష్టసుఖాలు అడిగి తెలుసుకుని తప్పకుండ వారికి అండగా నిలబడతానని హామీ ఇచ్చారు.అలాగే పలువురు వృద్ధులు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని తన ద్వారా ఉచితంగా ట్రీట్మెంట్ చేపిస్తానని నిర్వాహకులకు తెలిపారు.మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు దుప్పట్లు పంపిణీ చేసి ఆశ్రమం నిర్వహణ కోసం కొంతమేర ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,సేవాసదనం నిర్వాహకులు
తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో ఉన్న రాజీవ్ స్మారక భవనంలో స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ మరియు రాజీవ్ టెస్టు సభ్యులు ఎంఎ ఖయ్యూం మరియు నల్ల నరసింహలి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ పందుల రాజేష్ గౌడ్ ఉపాధ్యక్షులు మాదాని గోపాల్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చెరుకు లింగస్వామి గౌడ్ వివిధ వార్డ్ అధ్యక్షులు దొనకొండ కృష్ణ ఊదరి సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భద్రం, ఊదరి యాదయ్య, రఫిక్ సోనీ, నాగేష్, వెంకటేష్, మహేష్, రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రిని కలిసిన శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం కమిటీ



శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయానికి సోలార్ ప్లాంట్ ని మంజూరు చేస్తానన్న కేంద్ర మంత్రిప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

కేశవపురంలో శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం విద్యాలయం గత 47 సంవత్సరాలుగా విలువలతో కూడుకున్న విద్యను అందిస్తూ, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతూ, విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా ధైర్యాన్ని అందిస్తూ, దేశ సంరక్షణకై శిక్షణ ఇస్తున్న సంస్థ శ్రీ విద్యారణ ఆవాస విద్యాలయం అని, అలాంటి సంస్థకు తక్షణమే "సోలార్ ప్లాంట్" కు కృషి చేస్తానని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తేల రాజమౌళి, ప్రబంధకారిణి అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా, ఉపాధ్యక్షులు ఆకుల రాజయ్య, ప్రధాన ఆచార్యులు పొలసాని సుధాకర్ రావు, సరస్వతి శిశు మందిర్ సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, సంపెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి నిర్మాణానికి( ఆక్ట్ )

## చారిటబుల్ ట్రస్ట్ వారు పదివేల ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్.రామకృష్ణాపూర్ పట్టణంలో సోమవారం ఆక్ట్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్యానగర్ కి చెందిన లకుమల్ల నవీన్ .ఇతను పుట్టుకతోనే ఒక వికలాంగుడు. చిన్నతనంలో పోలియో వచ్చి ఎడమ కన్ను,ఎడమ చేయి,ఎడమ కాలు దెబ్బతిన్నాయి.

ఒక దాత సాయంతో చిన్న రూము కట్టుకున్నాడు. మరొక దాత ఇంటి ముందర రేకులు కొనిచ్చాడు. ఇతను ఆ రేకులు వేసుకోవడానికి అవసరమైన ఇనుప పైపులు, సిమెంట్ పోల్స్ కొరకు మా సంస్థను సంప్రదించినారు. మా ఆక్ట్ సంస్థ ద్వారా 10000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించినామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు భూమేష్,కోశాధికారి సురేష్,సభ్యులు సుభాష్,మల్లేష్ ,రమేష్,కె.సంపత్ ,మహేందర్ ,బి.సంపత్ మరియు కొండ కుమార్ పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్‌జి

మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆద్వర్యంలో చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 11,12,వ వార్డులో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుపాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.మహిళలకి ఉచితంగా నేర్పిస్తున్నటువంటి టైలరింగ్ తో స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుంది.టైలరింగ్ శిక్షణలో మంచిగా సక్సెస్ కావాలని అన్నారు. ఉచితంగా నేర్పిస్తున్నటువంటి ఈ శిక్షణ ద్వారా మహిళలకి ఉపాధి అవకాశం లభిస్తుంది.వారు కుటుంబ పోషణకు బారం కాకుండా ఉండేందుకు దోదపడతారు అని అన్నారు. వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవడానికి సహకరిస్తారు అని అన్నారుఈ కార్యక్రమంలో మదర్ ఎడ్యుకేషనల్ ఫౌండర్ చైర్మన్ శ్రీమతి బొజ్జ సంధ్యారాణి, నాయకులు తాడూరి పరమేష్ పాల్గొన్నారు.

## డివిజన్ లోని ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి



డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందు.

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

హుజురాబాద్ డివిజన్ లో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నిబంధనలకు లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి, స్కానింగ్, ఇమేజింగ్ సెంటర్లు, ల్యాబ్ డయాగ్నస్టిక్స్ సెంటర్లు తప్పకుండా తెలుగు, ఇంగ్లీష్ భాషలలో ధరల పట్టికల బోర్డులను ప్రదర్శించాలన్నారు. ఆసుపత్రిలోని డాక్టర్ల వివరాలను, సిబ్బంది వివరాలను, సేవల వివరాలతో కూడిన బోర్డులను కూడా ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో తగిన ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని, సరైన రికార్డులు మెయింటైన్ చేయాలని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు కూడా పెడతామని హెచ్చరించారు. ప్రైవేట్ ఆస్పత్రులు రిజిస్టర్ అయిన తర్వాతనే ప్రారంభించాలని, అలా కానీ యెడల కఠిన చర్యలు తీసుకోబడతాయని డాక్టర్ చందు హెచ్చరించారు. ఈ చట్టం ప్రకారం అన్ని రకాల వైద్య విధానాలు అనగా అల్లోపతిక్, డెంటల్ , ఆయుర్వేద, యునాని, హెూమియో, నాచురోపతి, క్లినిక్ లు %డ% ఆసుపత్రులు, ఫిజియోతెరపీ సెంటర్లు తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. అలాగే అన్నీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబ%శీ%దించిన రిపోర్టులు, డెంగ్యూ, మలేరియా పాజిటివ్ వస్తే డిఎంహెచ్ఓ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని, జనన వివరాలను బర్త్ మానిటరింగ్ పోర్టల్ లో, స్కానింగ్ వివరాలని పిసి%డ%పిఎన్డిటి పోర్టల్ లో తప్పని సరిగా ప్రతి దినం నమోదు చేయాలని పేర్కొన్నారు. అర్హత లేని వారు డాక్టర్లుగా చెలామణి అవుతూ వైద్య నిర్వహణ చేస్తున్నట్లు అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ప్రజలు ఇలాంటి వారి విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని, అర్హతలేని, రిజిస్టర్ పొందని వారిని ప్రోత్సహించ వద్దు అని డాక్టర్ చందు సూచించారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



మనోహరాబాద్ 08జూలై(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ లో కాంగ్రెస్ పార్టీ సోమవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి అధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చాలా ఉపయోగపడ్డాయని అన్నారు.ఉచిత వైద్యం కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం,108 అంబులెన్సులు ప్రజలకు ఎంతోగాను సేవలందిస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్మరి వెంకటేశం చారి,వీరబోయిన గోపాల్,ఎరుకలి నర్సింహ,మద్దూరి శ్రీశైలం గౌడ్,కొత్తకాపు శ్రీనివాస్,ఉట్ల సత్యనారాయణ,అచ్చగౌని ప్రభాకర్ గౌడ్,ఎర్రోల్ల వెంకటేష్,మొయిన్,సర్విన్ గౌడ్,మల్లేష్,,తదితరులు పాల్గొన్నారు

# కేంద్రం విధానాలతో వ్యవసాయరంగం కుదేలు

## వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి

## కనీసం 15 ఎకరాలకు రైతు భరోసా వర్తింప చేయాలి

## రైతులను విస్మరించిన వారికి సరైన గుణపాఠం నేర్పించారు

## స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

## కమ్యూనిస్టులే దేశానికి కాంతిరేఖలు కూనంనేని సాంబశివరావు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం




బిజెపి బీఆర్ఎస్ విధానాల వల్ల దేశంలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలు అయిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఏఐకేఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండవ మహాసభ దుమ్ముగూడెం మండల పరిధిలోని గంగోలు వివిఆర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జెండాను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగురవేశారు. అనంతరం ముత్యాల విశ్వనాథం, రావులపల్లి రవికుమార్, కిలిమి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను తీసుకొచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ రంగాల చేతుల్లో పెట్టేందుకు కుట్రలు పన్నిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు వీరోచిత పోరాటం చేశారని, ఈ పోరాటం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. రైతుల ప్రయోజనాల కోసం రైతులు అందిస్తుంటే తాయిలాలు ఇస్తున్నారంటూ నరేంద్ర మోడీ రైతులు అవహేళన చేయటం సరైనది కాదని, ఎవరి సొమ్ము ఎవరు ఎవరికి ఇస్తున్నారో తెలుసుకోవాలని చెప్పారు. రైతు రుణమాఫీ చేసేందుకు చేతులు రాని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రాయితీలను ప్రకటించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారన్నారు.

రైతులను విస్మరించే ఏ నాయకులైనా అధికారం కోల్పోక తప్పదని, గత పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు బిజెపి నడ్డి విరిచారని, రాష్ట్రంలో ఒంటెద్దు పోకడ పోయిన కేసీఆర్ ని ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసినాడే రైతంగానికి లాభం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కౌలు రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వాలు ముందుచూపుతో వ్యవహరించాలని చెప్పారు. వ్యవసాయం చేసే కుటుంబాల్లోకి ఆడపిల్లలను పెళ్లికిచ్చే పరిస్థితులు ప్రస్తుతం రాష్ట్రంలో దేశంలే లేవని, నగరాల్లో గుమస్తా ఉద్యోగం చేస్తున్న పిల్లని ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులు మారాలంటే వ్యవసాయ రంగంలో ప్రభుత్వాలు సమూలమైన మార్పులు తీసుకురావాలని,

అన్నారు. వ్యవసాయంలో సాటిగా మారిన నా నాడే రైతులు రాజుగా ఎదుగుతారని సంపద సృష్టింపబడుతుందని చెప్పారు. భారత కమ్యూనిస్టు పార్టీ అనుబంధంగా రైతు సంఘంతో పాటు అనేక సంఘాలు ఉన్నాయని, అధికారం ఉందా లేకున్నా సమస్యలపై పోరాటాలు చేసి పరిష్కారాలకు అనుగుటమే కమ్యూనిస్టుల ఏకైక లక్ష్యమని చెప్పారు. దేశంలో కమ్యూనిస్టులు లేకుంటే పరిస్థితులు అధ్వానంగా మారిపోతాయని. కమ్యూనిస్టుల పోరాటాలే దేశానికి దిక్సూచిగా కాంతి రేఖలుగా నిలుస్తున్నాయని చెప్పారు.

అనంతరం ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 23 లక్షల మంది కంటే ఎక్కువ వ్యవసాయ రంగాన్ని వదిలిపెట్టి పొట్ట చేత కొని పట్టణాలకు వలస పోయారని చెప్పారు. వ్యవసాయాన్ని లాక్కొని అదా నీ అంబానీలకు కట్టబట్టి రైతులను కూలీలుగా మార్చేందుకు కుట్రలు పన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో నిరుద్యోగ సమస్యను సృష్టించేందుకు మోడీ సర్కార్ తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని. దేశోనికి అన్నం పెట్టే వ్యవసాయ రంగాన్ని కాదని. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు చూస్తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర, గ్యారెంటీ, రుణమాఫీ చట్టాలను దేశంలో అమలు చేయాలని కోరారు. వరికిరూ.115 మద్దతు ధర పంచి. రైతులను పెంచి పోషిస్తున్నట్లు మోడీ సంతోషపడుతున్నారని, వాస్తవానికి 771 రూపాయలు పెంచాలని సూచించారు.రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసేందుకు ఆలస్యం చేస్తుందని, సలహాలు సూచనలు కోరుతుందని అన్నారు, రైతు భరోసా పథకాన్ని కనీసం 15 ఎకరాలకు వర్తింపచేయాలని ఎరువులు పురుగు మందులు విత్తనాలు అందజేయాలని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు మేలు చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలోనే జిల్లాను వ్యవసాయ క్షేత్రం గా మారుస్తానని 2.3 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేసేందుకు రైతులకు విత్తనాలు ఎరువులు పురుగు మందులు సబ్సిడీపై అందజేయాలన్నారు.

అనంతరం ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ధరణి ఓ బూటకం అని, ఆ పేరు చెప్పి భూములను గుర్తించిన బిఆర్ఎస్ ప్రభుత్వం దిగజారుడు చర్యలకు పూనుకుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ రైతు వ్యతిరేక విధానాల అవలంబించారని, అందుకే ఇంటిదారి పట్టాల్సి వచ్చింది అన్నారు. లక్షల కోట్ల రూపాయల ధనాన్ని వృధా చేశారని. సీతారామ ప్రాజెక్ట్ జిల్లాలో చేపడుతున్నప్పటికీ దాని ద్వారా ఈ జిల్లాలో భూములకు సాగునీరు అందే పరిస్థితి లేదని, ఇదే విషయాన్ని ఎమ్మెల్యే సాంబశివరావు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో, డిజైన్లో కొద్దిపాటి మార్పులు చేసి ఇక్కడ భూముల్లో కూడా నీరు పారేలా చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. రైతుబంధు పథకాన్ని ఇస్తానుసారంగా అమలు చేసి, చెట్లు పుట్టలతో పాటు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కూడా అమలు చేశారని, అత్త సొమ్ము అల్లుడు దానం చేయటమంటే ఇదే అన్నారు. పరిశ్రమలకు విద్యుత్ సబ్సిడీలు అందిస్తూ రైతులను విస్మరిస్తున్నారని అన్నం పెట్టే అన్నదాత దేశంలో అనేక అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని మండిపడ్డారు. ఎన్నికలు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయకుంటే దశల వారి పోరాటాలు చేయక తప్పదని, రైతుల ప్రయోజనాల కోసం పాటుపడే ఏఐకేఎస్ గ్రామ గ్రామాన బలపడుతూ ప్రభుత్వ విధానాలపై పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి- ఎస్కె షాబీర్ పాషా,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి-ఏపూరి బ్రహ్మం, సంద్రనరేంద్రకుమార్, ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి -నారాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యులు - కల్లూరి వెంకటేశ్వరరావు,

ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, బి కె ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు రేసు ఎల్లయ్య, మహిళ సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి -సలిగంటి శ్రీనివాస్, టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీనివాస్, మండల నాయకులు బొల్లోజు వేణు, తాటిపూడి రమేష్, అమరవాది శంకర్, పాయం ఎర్రయ్య అడ్డగర్ల తాతజి, నూప తిరుపతిరావు, పందా రాజు, పాలంచ రామారావు నూప పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

## టి యు ఎఫ్ టీవీ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

టి యు ఎఫ్ టీవీ ఛానల్ ముఖ్య అతిధి డాక్టర్ చిమ శ్రీనివాస్

హైదరాబాద్ జూలై 8 అల్వాల్ .ప్రజా గొంతుక డెస్క్.






తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షకు అనుగుణంగా తెలంగాణ ప్రజలకు ముందుకు వస్తున్న టి యు ఎఫ్. టీవీ ఛానల్ రాష్ట్ర కార్యాలయం సోమవారం హైదరాబాదులోని అల్వాల్ సర్కిల్లో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిమ శ్రీనివాస్ హాజరయ్యారు కార్యాలయం ప్రారంభం తొలిదశ ఉద్యమకారుడు కొండ స్వామి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది టీయూఎఫ్. టీవీ ఛానల్ ప్రతినిధి వెంగళ భాస్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టోళ్ల సురేందర్ రెడ్డి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి. కారింగుల.

నరేందర్. గురుజాన్ని వెంకటేశం. తాడూరు గగన్ కుమార్. దొమ్మాటి కిరణ్ కుమార్. దాసరం.శ్రీనివాస్. గుండు దయానంద్ . కొంతం యాదిరెడ్డి ప్రభాకర్ రావు వెంకటేష్ స్వామి సురేందర్ అన్ని జిల్లాల కన్వీనర్లు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు

# ఆరు గ్యారంటీలకు వైఎస్ స్ఫూర్తి

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు గాంధీ భవన్‌లో ఘనంగా జరిగాయి.వైఎస్ చిత్రపటానికి టీ కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ దేశంలో సంక్షేమాన్ని గుర్తు చేసేది వైఎస్సార్ పాలన అని, వైఎస్ ముద్ర పేదల గుండెల్లో బలంగా ఉందని, ఆరు గ్యారంటీలకు వైఎస్ఆర్ స్ఫూర్తి అని ఆయన అన్నారు.దేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే తన లక్ష్యమని వైఎస్ అనేవారని, కాలం కాటువేసిందో, దుర దృష్టం వెంటాడిందో గానీ రాహుల్ ప్రధాని కాకముందే వైఎస్ చనిపోయారని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. రాహుల్ పాదయాత్రకు స్ఫూర్తి వైఎస్ చేసిన పాదయాత్ర అని, రాహుల్ పాదయాత్ర కూడా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కారణమని అన్నారు. రాహుల్ ప్రధాన ప్రతిపక్ష నేతగా రాణిస్తున్నారని, ప్రధాని పదవికి రాహుల్ ఒక్క అడుగు దూరంలోనే అన్నారని, రాహుల్ ప్రధాని కావడం నేటి చారిత్రక అవసరమన్నారు. కష్టపడి రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయాలని, ఆయనను ప్రధాని చేయడానికి కృషి చేసే వారే వైఎస్ వారసులని అయన అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వానికి వ్యతిరేకంగా వెళ్ళేవారు వైఎస్ వారసులు కాదన్నారు. పదేళ్లలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని, రాజశేఖర్ రెడ్డి జన్మదినం సందర్భంగా 35 మందికి కార్పొరేషన్ పదవులు కష్టపడ్డ కార్యకర్తలకు ఇచ్చిందన్నారు. ఒక్కరు కూడా పైరవీకారులు లేరని, ప్రతి ఒక్క కార్యకర్తను కాపాడుకుంటామని అయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ చారి, అమ్రాబాద్ సింగిల్ విండో చైర్మన్ పి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాలో మెరుగైన వైద్యం ప్రభుత్వ దావకానాల ద్వారా అందించాలి.

ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు నర్స్ పోస్టులు మౌలిక సమస్యలను పరిష్కరించాలి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా//





పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి.

ప్రభుత్వ దావాఖానాలో పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలి ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు నర్స్ పోస్టులు స్వీపర్ పోస్టులను భర్తీ చేయాలి కనీస మంచినీటి సౌకర్యం మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు ఈరోజు నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ ఐద్వా జిల్లా కమిటీగా జిల్లాలోని ప్రభుత్వ దావఖానాలలో స్థితిగతులపై 15 రోజులు ఆయా దావఖానాలను సందర్శించి, సర్వే నిర్వహించడం జరిగింది. మా దృష్టికి వచ్చిన సమస్యలను మీ దృష్టికి తీసుకొస్తున్నామనీ ప్రధానమైన అంశం ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాలను మెరుగు మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ దావాఖానాలో వికలాంగులకు వృద్ధులకు ఓపి సపరేటు గా ఉండాలన్నారు. గర్భిణీ స్త్రీల వార్డులో అదనపు డాక్టర్లను కేటాయించాలనీ రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు.మంచినీటి సౌకర్యం విస్తృతపరిచి అదనంగా నీళ్ల ట్యాంకును ఏర్పాటు చేయాలన్నారు.అదనంగా నర్సులను కేటాయించాలను ప్రభుత్వ దావఖానాలో ఫ్యాన్లు,ఏసీలు తలుపులు, కిటికీలు రిపేరు చేయించాలన్నారు.డాక్టర్లు,సిబ్బంది సమయపాలన పాటించాలనీ తెలిపారు.కొంతమంది డాక్టర్లు,సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారు ఆ విధానాన్ని అరికట్టాలన్నారు.మరియు పర్మినెంట్ సూపరిండెంట్ ను ఏర్పాటు చేయాలన్నారు.పానగల్ హర్బన్ హాస్పిటల్ మంధుల కొరతను తీర్చగలరు. గ్యాస్టిక్ మందుల కొరత ఉన్నది.మాన్యంచెలక కరెంట్ బిల్లు 20,000 పెండింగ్ ఉన్నది.అధేవిధంగా ఆసుపత్రికి సొంత భవనం నిర్మించాలన్నారు.ఈ క్రింద పేర్కొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు.కనగల్:-1.అదనంగా డాక్టర్,నర్సులను ఏర్పాటు చేయాలి.2.నైట్ వాచ్ మెన్,స్వీఫర్ ని ఏర్పాటు చేయాలి. 3.టాయిలెట్స్ బాత్ రూములు లేవు, మంచినీళ్ల సౌకర్యం అరకొరగా ఉన్నది,మందుల కొరత తీవ్రంగా ఉన్నది.వీటిని పరిష్కరించాలి.4.రాములబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాత్రూం సౌకర్యం లేదు,అది ఏర్పాటు చేయాలి.అదనంగా నర్సులను,నైట్ వాచ్మెన్ ఏర్పాటు చేయాలి.తిప్పర్తి:-1.తిప్పర్తి బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకున్నది. నూతన బిల్డింగు నిర్మించాలి,అదనంగా డాక్టర్ కావాలి,నైట్ వాచ్మెన్ స్వీపర్ లేదు, బాత్రూంలు లేవు,కొరత ఉన్నది గ్యాస్టిక్ మందుల కోసం ప్రజలు డిమాండ్ ఉన్నది.దేవరకొండ:-1.దేవరకొండకు అదనంగా వంద పడకలను పెంచాలి.నూతన బిల్డింగ్ ను నిర్మించాలి.అవినీతిని అరికట్టాలి.నార్కట్ పల్లి:-1.నార్కట్ పల్లి మంచినీళ్లు లేవు,వాచ్మెన్ స్వీపర్ లేదు,మరియు నూతన బిల్డింగు ఏర్పాటు చేయాలి.కట్టంగూర్:-1.కట్టంగూరు ఏఎన్ఎంలు భర్తీ చేయాలి,బాత్రూములు క్లీన్ చేసే పరిస్థితి లేదు, నైట్ వాచ్మెన్ ఏర్పాటు చేయాలి.మెయిల్ అసిస్టెంట్ కావాలి. రెండు సంవత్సరాలుగా ఎన్ హెచ్ ఎం నిధులు రావడం లేదు. వేములపల్లి:-1.మంచినీళ్ల సౌకర్యం కల్పించాలి. నైట్ వాచ్మెన్,స్వీపర్ ని ఏర్పాటు చేయాలి.బాత్రూంలు లేవు,కనీసం నర్సులు డ్రెస్ చేంజ్ చేసుకోవడానికి అవకాశం లేదు. కంటికి సంబంధించిన మందులు డ్రాప్స్ లేవు నైట్ వాచ్మెన్ లేరు,స్టాఫ్ నర్స్ ఏర్పాటు చేయాలి. మిర్యాలగూడ:-మిర్యాలగూడ అదనపు భవనం నిర్మించాలి,బెడ్స్ ఏర్పాటు చేయాలి మందుల కొరత తీవ్రంగా ఉన్నది.పరిష్కరించాలి.అడవిదేవులపల్లి:-అడవిదేవులపల్లి మంచినీటి సౌకర్యం లేదు, డాక్టర్లు టైం కు రావడం లేదు,మందుల కొరత ఉన్నది,నెట్ సౌకర్యం లేదు.దావకఖానా పరిసరాలు అపరిశుభ్రంగా చెత్తాచెదారంతో నిండి ఉన్నాయి.పరిష్కరించగలరు.దామరచర్ల:-దామరచర్ల మండలం డాక్టరు,నర్సు పోస్టులు భర్తీ చేయాలి.డాక్టర్లు సమయానికి రావడం లేదు.మంచినీటి సౌకర్యం లేదు,ఆసుపత్రి చెత్తాచెదారంతో నిండి అపరిశుభ్రంగా ఉన్నది మందల కొరత ఉన్నది.పరిష్కరించగలరు.పైన పేర్కొన్న వైద్య సమస్యలను వేగవంతంగా పరిష్కరించుటకు తమరు చొరవ చూపగలరని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.2.పోలబోయిన వరలక్ష్మి జిల్లా అధ్యక్షురాలు 3.రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ,4.జిట్ట సరోజ 5.జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి,6.జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మజిల్లా కమిటీ సభ్యులు ఎస్కె సుల్తానా, కనుకుంట్ల ఉమారాణి, జంజరాల ఉమా.పాల్గొన్నారు

## వైయస్ జయంతి సందర్భంగా

## ఫైర్ స్టేషన్ లో మొక్క నాటిన అగ్బర్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నర్సంపేట ఫైర్ స్టేషన్ ఆవరణలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జాతీయ మహానంది అవార్డు గ్రహీత ప్రముఖ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో నర్సంపేట అగ్నిమాపక లీడింగ్ ఫైర్ మాన్ మహమ్మద్ అక్బర్ , చేతుల మీదుగా నేరేడు పండ్ల మొక్క ఫైర్ స్టేషన్ లో నటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు మనం నాటిన ఈ మొక్క ఫలవృక్షంగా మారి మానవాళి ప్రాణకోటి జీవులకు ఆహారం ఆక్సిజన్ మనుషులు ప్రాణాలను కాపాడే వృక్ష సంపదను ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలన్నారు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులర్పించారుఈ కార్యక్రమంలో ఫైర్ మాన్ ధరావత్ జయరాం డ్రైవర్ ఆపరేటర్ యం వి నాయక్ పాల్గొన్నారు

## గుండాలను భూకబ్జాదారులని పోషించింది నువ్వు నీ కొడుకు కాదా

దివాకర్ రావు దిగజారుడు మాటలు మానుకో
ప్రేమ్ సాగర్ రావు పై నిందారోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు
మంచిర్యాలలో మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల సోమవారం ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు నివాసంలో కాంగ్రెస్ నాయకులు మీడియా సమావేశం లో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు చేసిన ఆరోపణలపై మాట్లాడుతూ. ప్రజాప్రతినిధి గా పనికిరావంటు ప్రజలు ఎన్నికల్లో చిత్తుగా ఓడించి ఇంట్లో కూర్చోపెట్టినా నడిపెల్లి దివాకర్ రావుకు జ్ఞానోదయం కావడం లేదని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా విమర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలత మాట్లాడారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పై మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. ఆకాశరమన్న పేరుతో ఎమ్మెల్యే పై నిందారోపణలు చేస్తూ మెయిన్ రోడ్ లో పంచిపెట్టడం దివాకర్ రావు ఆయన తనయుడు విజిత్ రావు హస్తం ఉందన్నారు. లేఖలపై పోలీసు లు విచారణ జరుపుతున్నారని ఆకాశరామన్న దొరుకుతాడని వారు చెప్పారు. గుండాలు, భూకబ్జాదారులను పెంచిపోషించింది ఆ ఇద్దరు నేతలు కాదా అని ప్రశ్నించారు. భూకబ్జా కేసులో వారి అనుచరుడు తాజాగా అరెస్టు అయ్యాడని గుర్తు చేశారు. గోదావరి ఒడ్డున మాతా శిశు ఆసుపత్రి ఆసుపత్రి నిర్మించి కోట్ల రూపాయల ప్రజాధనం దుబారా చేయడమే కాకుండా రోగులకు ఉపయోగం లేకుండా చేసిన ఘనత దివాకర్ రావుది కాదని వారు నిలదీశారు. ఐబి స్థలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం కు ఎమ్మెల్యే చర్యలు తీసుకోగా దివాకర్ రావు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. 20 యేండ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన దివాకర్ రావు మంచిర్యాలలో ఏ మేరకు అభివృద్ధి చేశారో నిరూపించాలని వారు సవాలు చేశారు. ఎమ్మెల్యే అయినా కొద్ది రోజుల్లోనే ప్రేమ్ సాగర్ రావు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు జీవోలు తీసుకురానున్నారని వారు తెలిపారు. ప్రేమ్ సాగర్ రావు వ్యాపారం చేసుకుంటూ మంచిర్యాలలో ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని దివాకర్ రావు మాదిరిగా ఎన్నికల స్టంట్ లో భాగంగా ట్రస్టు ఏర్పాటు చేయలేదని అన్నారు. ఎన్నికలో ఓడిపోగానే ట్రస్టు జెండా ఎత్తివేశారని విమర్శించారు. ప్రేమసాగర్ రావుపై నిందారోపణలు చేస్తే సహించేదిలేదని వారు హెచ్చరించారు.

## శానిటేషన్,వనమాహొత్సవం పైన సమీక్షా సమావేశం నిర్వహించిన ఎంపీడీవో ఎండి. నిరంజన్ వలి

ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి



ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసులో వన మహొత్సవం ,శానిటేషన్ పై పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లకు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీడీఓ ఎండీ నీరంజన్ వలీ మాట్లాడుతూ వన మహొత్సవం కార్యక్రమంలో మొక్కలు పెట్టడానికి సమయం దగ్గరలో ఉన్నందున గుంతలు త్వరగా పూర్తిచేయాలని,గ్రామాల్లో పండ్ల తోటలు పెట్టుకునే రైతుల వివరాలు సేకరించి ఏస్టీమేషన్స్ వేయించి పనులు ప్రారంభించాలని అన్నారు.ఈ వర్షాకాలంలో గ్రామాల్లో పిచ్చి మొక్కలు పెరిగడంతో దోమలు వస్తాయి అని వాటి వలన ఈ వర్షకాలం సీజన్లో వైరల్ ఫీవర్ వస్తుంటాయి అందువలన గ్రామాల్లో శానిటేషన్ వర్క్ ఎప్పటికప్పుడు క్లీన్ గా చేయించాలని పంచాయతీ తెల్పడం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీఓ జులూరు పద్మావతి, ఏపీఓ బోడిగే రమేష్,టీఏలు,పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన దళిత సంఘం నాయకులు

ప్రజా గొంతుక జూన్ 8 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ పట్టణంలో ఇటీవల నూతనంగా దేవరకొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వైయస్ కరుణాకర్ సోమవారం స్థానిక సిల్వర్ జూబ్లీ క్లబ్లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ కర్ణాకర్ జర్నలిస్టులకు పూర్తి స్థాయిలో సేవలు అందిస్తూ జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని వారు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలిపారు ఏ పదవులు చేపట్టిన ఆ పదవికి పూర్తిస్థాయి వన్నె తీసుకొచ్చేటువంటి వ్యక్తి కరుణాకర్ అని పేర్కొన్నారు. గతంలో కౌన్సిలర్ గా తమ వార్డులోనే కొనసాగారని దళిత హరిజన గిరిజన బడుగు ముస్లిం మైనార్టీ వర్గాల కోసం ఆయన చేసిన సేవలు ఇప్పటికీ గుర్తుండిపోతాయని గుర్తు చేసుకున్నారు. సహాయమని వచ్చిన వారికి అప్పన్నహస్తం అందించే గుణం ఉన్న వ్యక్తి కర్ణాకర్ అని తెలిపారు.ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ సమాజంలో వ్యక్తిగత వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నట్లయితే పదవులు తప్పకుండా వస్తాయని ప్రతి వ్యక్తి తనలో తాను పరివర్తన కోసం పనిచేయాలని అప్పుడే సమాజం గర్విస్తుందని తెలిపారు .దళిత సంఘాల నాయకులు తనను ఇంత ఆపేయంగా ఆహ్వానించి సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. సీనియర్ న్యాయవాది నెమ్మికంటి గౌరీ శంకర్ మాట్లాడుతూ కరుణాకర్ చిన్నతనం నుండి తెలుసని కరుణాకర్ తండ్రి ఏ కుల సుదర్శన్ చిరకాల మిత్రుడని ఆయన కర్ణాకర్ సైతం మంచి ఉన్నత స్థితిలో మరెన్నో పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రచార కార్యదర్శిగా నియమితులైన ముసిని అంజన్ సైతం సన్మానించారు. సన్మానించిన వారిలో దళిత సంఘం నాయకులు అంకురి వెంకటయ్య, ముసిని అంజన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకురి శివ, కొండపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీ పొట్ట బుచ్చయ్య ,పాస్టర్ ప్రసాద్, అంకూరి దానయ్య ,సత్యం ,సిటీ కేబుల్ రమేష్ ,రాములు , స్టే అండ్ సి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్



ప్రజా గొంతుక న్యూస్ కలెక్టరేట్ మంచిర్యాల సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్షెట్టిపేట మండలం హన్మంతుపల్లె గ్రామానికి చెందిన సంకోజి శంకరయ్య తనకు చందారం శివారులో భూమి ఉందని, కొంత భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్షెట్టిపేట మండలం హన్మంతుపల్లె గ్రామ రైతులు తాము తమ వ్యవసాయ భూములలోకి వెళ్ళేందుకు ఉన్న దారి పిచ్చిచెట్లతో నిండి ఇబ్బందికరంగా ఉందని, చెట్లను తొలగించి దారిని చదును చేసి ఆ దారిలోని ఒర్రెపై నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం పోతనపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చిన్నమల్లయ్య తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి ఆన్లైన్లో ఇతరుల పేరిట పట్టా చూపుతుందని, ఈ విషయంలో విచారణ జరిపి తన పేరిట తిరిగి పట్టా మార్పు చేసి ఇవ్వగలరని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని హమాలివాడకు చెందిన ఉప్పరి సాగర్ హమాలివాడ నుండి తిలక్నగర్ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనుల కారణంగా తాము తీవ్రంగా నష్టపోతున్నామని, మురుగు కాలువలు లేక, త్రాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఈ పనుల విషయంలో సమగ్ర విచారణ జరుపాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకుర్దు గ్రామానికి చెందిన ముత్తె అపర్ణ తనకు గ్రామ శివారులో భూమి ఉందని, ధరణిలో చూపించడం లేదని, ఇట్టి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం రాపల్లి గ్రామానికి చెందిన ఏనుగు భూపతిరెడ్డి తన దరఖాస్తులో ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపు గురైన వారి మేజర్ సన్స్కు వారికి అందించే పరిహారం తన కుమారుడు, మానసిక దివ్యాంగుడు అయిన శ్రావణ భ్రమార్కు ఇప్పించాలని కోరారు. కాసిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గొర్రె రాజయ్య తమకు వారసత్వంగా వస్తున్న భూమి పట్టా, భూయాజమన్య పత్రంలో తక్కువ విస్తీర్ణం చూపుతుందని, ఈ పొరపాటును సవరించి తనకు గల భూమి విస్తీర్ణం నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 54 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:



స్థానిక గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ ఎండి సజ్జు ల ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులకు ఏకకాలంలో రుణమాఫీ 9 గంటల ఉచిత కరెంటు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు ఆరోగ్యశ్రీ, 108, 9 రకాల వస్తువుల రేషన్ షాపులో సరుకులు ఇలా చెప్పుకుంటూ పోతే చరిత్రలో చెరుగని ముద్ర వేసుకున్న మహోన్నతమైన మనసున్న మారాజు మన రాజశేఖర్ రెడ్డి వారికి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ద్వారా జయంతి ఉత్సవాలు జరుపుకోవడం చాలా గర్వంగా ఉంది ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సజ్జు, కౌన్సిలర్ దిడ్డి రాము, ఎర్రం సతీష్. ఎండి ఎన్ఎస్ఈఐ మండల్ ప్రెసిడెంట్ వాసల సుధీర్, ఎండి రంజాన్, దొడ్డే నవీన్, పతకాల రమేష్, రోమాల రాజు కుమార్, యాట్ల అశోక్, దొడ్డే శ్రీకాంత్, శంకర్ మిడిదొడ్డి, పతకాల అనిల్, మహమ్మద్ అశ్రఫ్, అనిల్, నర్సయ్య ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది.

## జనం మెచ్చిన నేత రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో వైఎస్ జయంతి జరుగగా నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఐలయ్య మాట్లాడుతూ.. వ్యక్తిత్వం ఎందరికో ఆదర్శమని, రాజకీయాల్లో ఇచ్చిన మాటకు కట్టుబడిన మహానేత వైఎస్సార్ అని కొనియాడారు.పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకున్న వైఎస్సార్ స్ఫూర్తితో హాత్ సే హాత్ జోడో యాత్ర చేసానని రాహుల్ గాంధీ ప్రకటించడం వైఎస్సార్ గొప్పతనానికి నిదర్శనమన్నారు. రాజశేఖర్ రెడ్డి 2004 మే 14న తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, ఉచిత విద్యుత్, పెండింగ్లో ఉన్న విద్యుత్ బకాయిల రద్దుపై తొలి, మలి సంతకాలు చేసి ప్రజలకు మరింత దగ్గరయ్యారని అన్నారు. అది మొదలు ఎన్నో ప్రజా ప్రయోజన పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసారని గుర్తుచేసారు. ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలు ఆయనను చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, మాజీ వైస్ ఎంపిపి మాడుగుల ఎజ్రా, చిదురాల స్వరూప, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మాజీ ఎంపిటిసి బొల్లంపల్లి రమేష్, పొన్నాల మురళి, బొల్లంపల్లి షద్రేక్, గట్టు ప్రభాకర్, పూర్ణచందర్, పోల్సాని గోపాల్ రావు, కొమురయ్య, కుమారస్వామి, సతీష్, కళావతి, స్వర్ణలత, మంజుల, శారదా, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



మనోహరాబాద్ 08జులై(ప్రజా గొంతుక)

రాష్ట్ర సర్పంచ్ల పోరం కన్వీనర్,మెదక్ జిల్లా మనోహరాబాద్ మాజీ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు,నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకలో హాజరయ్యారు.వారి జన్మదినం సందర్భంగా పలువురు ప్రత్యేకంగా తీసుకొచ్చిన కేకులను కట్ చేయించి ఆయనకు తినిపించారు.శాలువాలు కప్పి,బొకేలు,జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ మైనంపల్లి హనుమంతరావు,మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి,ఉమ్మడి మండల ప్యాక్స్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డిలతో పాటు పలువురు రాజకీయ నాయకులు,అభిమానులు చిట్కుల మహిపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి...



సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా// నాగార్జున సాగర్ నియోజక వర్గం// నిడమనూరు//

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కోరారు. నిడమనూరులోని బాలాజీ ఫంక్షన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిందని, గతం కంటే దేశం లో మోడీ చరిష్మా తగ్గిపోయిందని, ఎన్నికల ముందు బిజెపి స్వతంత్రంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని చెప్పి గొప్పలకు పోయి ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీలపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కార్పొరేట్ శక్తులకు కేంద్ర ప్రభుత్వం,ప్రభుత్వ రంగ సంస్థలను దారా దత్తం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బిఎస్ఎన్ఎల్,ఎల్ఐసి, బొగ్గు,రైల్వే లను ప్రైవేట్ పరం చేస్తూ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుంటుందని వారు అన్నారు.మోడీ గత 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీలను నెరవేర్చకుండా,మత తత్వ విధానాలను, హిందుత్వ భావజాలంపై రాజకీయాలు చేసిందని, మైనార్టీలపై విషం చిమ్ముతూ అనేక దాడులు దౌర్జన్యాలకు పాల్పడిందని అన్నారు.గతంలో కంటే బీజేపీ అధికారంలోని మోడీ పార్టీ మూడు రెట్లు అధికంగా అప్పులు చేసిందని అన్నారు.దేశంలో నిరుద్యోగిత పెరిగిందని,పేదరికం ఆకలి చావులు నేటికీ కొనసాగుతున్నాయనీ, రోజురోజుకు రూపాయి విలువ పడిపోతుందని వారన్నారు.రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ అధికారంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలను ఇచ్చిందని, తక్షణమే అమలు చేయాలని ఆయన అన్నారు. రెండు లక్షల రుణమాఫీ నీ వెంటనే అమలు జరపాలని ఆయన కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన ప్రజలను చైతన్యం చేయాలని, ప్రభుత్వాలు ఇచ్చిన హామీల పైన ప్రజల పక్షాన నిలబడి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్నది పోరాటాల కాలమని, సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని , పోరాటాలలో ప్రజలను భాగస్వామ్యం చేసి , సమస్యను పరిష్కారానికి కృషి చేయాలని అందుకు ఈ రాజకీయ శిక్షణ తరగతులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.ముందుగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి ఆవిష్కరించిన అనంతరం నిర్వహించిన ప్రారంభ సభ లో ఆయన మాట్లాడారు. అనంతరం నిర్వహించిన శిక్షణ తరగతులలో కమ్యూనిస్టు ఉద్యమం, నేటి రాజకీయ పరిస్థితులపై సిపిఎం రాష్ట్ర నాయకులు మీరియం వెంకటేశ్వర్లు, పార్టీ ప్రజా సంఘం నిర్మాణం,పార్టీ సభ్యులు పని క్లాసును పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పార్టీ శ్రేణులకు బోధించారు. కొండేటి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ,మరి శంకర్ ,మండల కార్యదర్శిలు కందుకూరి కోటేష్,దైద శ్రీను,దుబ్బ రామచంద్రయ్య, ఆకారపు నరేష్,ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు దైద జానకమ్మ ఎస్ కే బషీర్, కోమండ్ల గురవయ్య,నల్లబోతు సోమయ్య, దంతాల నాగార్జున,కుంచెం శేఖర్, మణికంఠ చంద్రశేఖర్, కోదండ చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో



వాజేడు మండలంలోని అటవీశాఖ రెంజర్ ఆఫీసర్ చంద్రమౌళి సహకారంతో బోగత జలపాతం దగ్గర రక్తదాన శిబిరం.ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడం సాయి ప్రకాష్ వాజేడు రేంజ్ ఆఫీసర్ చంద్రమౌళి సహకారం తో బొగత సెక్షన్ ఆఫీసర్ గొంది నారాయణ బొగత బీట్ ఆఫీసర్ కవిత ఆధ్వర్యంలో 20 యూనిట్ల రక్తం నాగారం ప్రభుత్వ ఆసుపత్రి వారికి ఇవ్వడం జరిగింది.ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తో పాటు చీకుపల్లి యువత గుమ్మడిదొడ్డి యువత రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు బొగత సిబ్బంది కూడా రక్తదానం చేశారు గుమ్మడిదొడ్డి యూత్ లీడర్ బోదే బోయిన భరత్ చీకుపల్లి యూత్ లీడర్ బోధ బోయిన వికాస్ , నగరం ప్రభుత్వ సిబ్బంది మల్లికా మురళి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జులై 10న కోరికల దినం జయప్రదం చేయండి సీఐటీయూ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి //షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

కేంద్ర బిజెపి విధానాలను నివారించి కార్మిక హక్కులను కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలను ఉదృతం చేయడం కోసం సిఐటియు కేంద్ర కమిటీ పిలుపుమేరకు జూలై 10న కోరికల దినం పాటించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండం పల్లి సత్తయ్య పిలుపునిచ్చారుసోమవారం పీవీఎన్ థియేటర్ అమాలి ఆఫీస్ దగ్గర కోరికల దినం కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన తరువాత సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతం గా అమలు చేసేందుకు ముందుకు పోతుందని అన్నారు.నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. బొగ్గు బ్లాకుల వేలానికి పూనుకున్నది. ఈపీఎఫ్ సకాలంలో చెల్లించని యాజమాన్యాలకు విధించే జరినామాను భారీగా తగ్గించింది. కార్పొరేట్ మతోన్మాదులను ప్రసన్నం చేసుకుని వారికి లాభాలు కట్టబెట్టేందుకు నిశ్చయంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతిఘటించేందుకు కార్మిక వర్గ పోరాటాలు ఉధృతం చేయడానికి జులై 10న దేశవ్యాప్తంగా కోరికల దినం పాటించి పట్టణ మండల కేంద్రాలలో ధర్నాలు నిరసన ర్యాలీలు చేయాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులందరికీ కనీస వేతనం 26000 నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఎగ్జామ్ రద్దుచేసి పారితోషికాలు కాకుండా కనీస వేతనాలు నిర్ణయించాలని, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం, ఐకెపి వివోఏ, వైద్య ఆరోగ్య రంగం తో పాటు వివిధ స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టాలు అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న అమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆలోపు ఆంధ్ర ప్రదేశ్ లో ఇస్తున్న మాదిరిగా 21000 రూపాయల వేతనం అమలు చేయాలని, అంగన్వాడి రంగంలో కొత్తగా తీసుకొచ్చిన రిటైర్మెంట్ విధానంలో టీచర్కు రెండు లక్షలు ఆయాకు లక్ష రూపాయలు ఇస్తూ వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జూలై 10న జరిగే కోరికల దినం సందర్భంగా అన్ని మండల పట్టణ కేంద్రాలలో నిరసన ర్యాలీలు ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ పోలే సత్యనారాయణ సలివోజు సైదాచారి హమాలీ యూనియన్ అధ్యక్షులు హౌరేశు మారయ్య కార్యదర్శి కాడింగు రవికుమార్ ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు పజ్జూరి యాదగిరి,గాదె యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# కుల వివక్షత ఇంకెన్నాళ్లు..?




ఎస్.ఐ శ్రీనివాస్ మృతిపై హైకోర్టు సెట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలి.
పాలడుగు నాగార్జున కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్.
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//

సామాజిక ప్రజాసంఘాల నేతలు

అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాములు శ్రీనివాస్ మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయవిచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. శ్రీనివాస్ మృతికి కారణమైన సీఐ మరియు సిబ్బందిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.దళిత ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ మృతి కి బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్లగొండ పట్టణంలోని పెదగడియారం చౌరస్తాలో సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ స్థానిక సీఐ జితేందర్ రెడ్డి వేధింపుల వల్లనే ఎస్సై శ్రీరాముల శ్రీనివాసులు ఆత్మహత్యా చేసుకున్నాడని పోలీసులకు సంబంధం లేని సివిల్ కేసులలో ఎస్.ఐ ని ఇన్వాల్వ్ కావాలని సీఐ బలవంతం పెట్టడం వల్లనే ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ మరణానికి కారణం సీఐ వేధింపులేనని వారన్నారు.చట్టాలు అమలు చేయాల్సిన ఎస్.ఐ కే కుల వివక్షత తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ జితేందర్ రెడ్డిని ఇతర పోలీస్ ఉద్యోగస్తులను తక్షణమే విధుల నుండి తొలగించాలని,కఠిన శిక్షలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం విధించాలని ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. మృతుడు శ్రీరాములు శ్రీనివాస్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 50 లక్షలు పరిహారం ఇవ్వాలన్నారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆధిపత్య కుల అహంకారం నశించాలి.పందుల సైదులుతెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుకుల వివక్షతలు లేని సమసమాజ స్థాపనకు ఒకవైపు బలమైన ఉద్యమాలు జరుగుతుంటే, మరొకవైపు మరి అజ్ఞానంగా అది పోలీసు వ్యవస్థలో ఒక దళిత ఎస్సై ఆదిపత్య కులోన్మాదానికి బలి కావడం అనేది సిగ్గుమాలిన చర్య అన్నారు.సామాజిక స్పృహను,సామాజిక చైతన్యాన్ని సమసమానత్వాన్నిసమాజానికి చాటి చెప్పాల్సిన పోలీస్ అధికారులే కుల వేధింపులకు పాల్పడడం అనేది సమాజంలో మాయని మచ్చ అన్నారు పోలీసు అధికారులు తన క్రింది వారిని చులకనగా చూసే పద్ధతిని మానుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ఒక దళితుడు ఎస్ఐ ఉద్యోగాన్ని సాధిస్తే ఓర్వ లేకపోవడం ఏం పద్దతి అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అద్దంకి రవీందర్ మాల, మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్దన్ గౌడ్,కట్టెల శివకుమార్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు,గాదె నరసింహ కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి,పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరు సాగర్, బొట్టు శివకుమార్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు రవీందర్,కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోలే సత్యనారాయణ,అద్దంకి నరసింహ గాదె యాదయ్య,సురవరం శివరామకృష్ణ,తబోల్గారి నరసింహ దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా ఇన్చార్జ్. తెలగ మల్ల యాదగిరి మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి,కుమ్మరి శంకర్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి,దండంపల్లి సత్తయ్య సిఐటియు జిల్లా కార్యదర్శి.,రేఖల సైదులు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, చింతకాయల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలి ఇవ్వాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి. తుమ్మల వెంకట్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 8:ములుగు జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గోవిందరావుపేట మండలం, పసర నగరం రెవెన్యూ శివారులోని సర్వే నెంబర్ 109/ ఈ బై ఒకటి లో పది ఎకరాలలో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నుండి, కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టడం జరిగింది. ఈ ధర్నా ఉద్దేశించి తుమ్మల వెంకటరెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, గత రెండు సంవత్సరాల నుండి సర్వేనెంబర్ 109/%వ% లో పేదలు గుడిసెలు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు .ఈ భూమిని గత 60 సంవత్సరాలుగా ఇద్దరు భూస్వాములు కోర్టుల చుట్టూ తిరుగుసు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఇట్టి భూమిని జూన్ 27 ,2022న అప్పటి కలెక్టర్ కృష్ణ ఆదిత్య ఇన్చార్జి పిఓ గారు ఈ భూమి పూర్వపరాలు పరిశీ లించి ఇది తుంగతుర్తి వెంకట శాస్త్రి మిగులు భూమిని ఇది ప్రభుత్వ భూమి, ఇది ఈ భూస్వాములకు సంబంధం లేదని తాసిల్దార్ స్వాధీన పరచుకొని, పబ్లిక్ ప్రాపర్టీ కోసం వినియోగించుకోవాలని తీర్పు ఇచ్చినారు .ఇలాంటి సందర్భంలో భూస్వాములకు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ పేద ప్రజల సమీకరించిఈ భూమిలో గుడిసెలు వేయడం జరిగింది పేదలు పక్కా ఇల్లు నిర్మించు కోకుండా భూస్వాములు అడ్డు తగులుతున్నారని పేర్కొన్నారు. వెంటనే భూస్వాముల దాడులు ఆపాలని, ప్రభుత్వం పేదలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ యొక్క భూమి పూర్వ పురాలు పరిశీలించి, పట్టాలు ఇవ్వాల్సిందిగా, పక్క ఇల్లు నిర్మించవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం.ధర్నా అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది .కలెక్టర్ ఈ కేసును పరిశీలించి, పేదలకు న్యాయం చేస్తారని హామీ ఇచ్చినారు. ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధన సరి సీతక్క జోక్యం చేసుకొని, పేదలకు న్యాయం చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పొదిళ్ల చిట్టిబాబు, రత్నం రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, ఎండి గపూర్ భాష, గొంది రాజేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, సిపిఎం నాయకులు సోమ మల్లారెడ్డి, అంబాల మురళి, ముమ్మిడి ఉపేంద్ర చారి, జిట్టబోయిన రమేష్, బ్రహ్మచారి పల్లపు రాజు, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కారం రజిత, మంచాల కవిత, గుడిసె వాసుల నాయకులు కందుల రాజేశ్వరి, పాయం శారద, సువర్ణ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాల విద్యుత్ ఉపకేంద్రాన్ని సందర్శించిన సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం.:



టీజీఎస్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి సోమవారం గోదావరి వరదల దృష్ట్యా దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. గోదావరి వరదల ముప్పు ప్రాంతంలో ఉన్న పర్ణశాల విద్యుత్ ఉప కేంద్రాని సందర్శించి మండల రెవెన్యూ అధికారి అయిన చంద్రశేఖర్ తో నూతన స్థల ఏర్పాటు గురించి మాట్లాడారు. దానికి సానుకూలంగా స్పందించి, పర్ణశాల ఉప కేంద్రానికి చిన్న బండిరేవు ప్రాంతం లో స్థలం ఏర్పాటు చేశారని తెలిపారు. సిఎండి సంబధిత అధికారులను వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సిఎండి తో పాటు డిఈ టెక్నికల్ శ్రీదరచారి గారు, డిఈ కన్స్ట్రక్షన్ నందయ్య, భద్రాచలం డిఈ జీవన్ కుమార్, డిఈ ఎమ్మార్పీ రాంబాబు, స్థానిక ఏడీఈ వేణు, ఏఈ మోహన్ రెడ్డి మరియు పలు విభాగాల ఏడీఈ లు, ఏఈ లు హాజారు అయ్యారు

## పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయుడికి ఘన సన్మానం






ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గత కొన్నేళ్లుగా మండల పరిధిలోని అచ్యుతాపురం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా సేవలందించి, పాఠశాలను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్ది పదోన్నతి పై పర్ణశాల పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు ఏజే ప్రభాకర్ ను సోమవారం అచ్యుతాపురం గ్రామస్తులు ఘనంగా సత్కరించి, ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామస్తులంతా బాణా సంచాలతో, మేళా తాళాలతో ప్రభాకర్ ను ఊరేగిస్తూ వీడ్కోలు సభ వేదిక వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ సున్నం సమ్మయ్య మాట్లాడుతూ ఎక్కడ పని చేసినా తనదైన ముద్ర వేసి, అక్కడ విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి గ్రామస్తుల ప్రేమాభిమానాన్ని చురగొన్నారని ఏజే ప్రభాకర్ ను ప్రశంసించారు. తదుపరి గ్రామస్తులు ప్రభాకర్ చేసిన సేవలను కొనియాడుతూ పాఠశాల అభివృద్ధికి ఆయన చేసిన కృషితో పాటుగా గ్రామాభివృద్ధిలో గ్రామస్తులకు ఆయన అందించిన సహాయ సహకారాలను గుర్తు చేసుకుంటూ ఇటువంటి ఉపాధ్యాయుడు మన పాఠశాలను మన గ్రామాన్ని వదిలి వెళ్ళడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుమ్ముగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏవి రామారావు , ఆశ్రమ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి నాగమణి , ఎంపీపీ రేసు లక్ష్మీ , అచ్చుతాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మేరీ కుమారి, గ్రామ పెద్దలు తెల్లం ధర్మయ్య , సోయం కామరాజు, సొందె మల్లూరు యూత్ కమిటీ సభ్యులు సోయం నరసింహారావు, ఎంప్లాయిస్ కమిటీ సభ్యులు సోయ%శీ% కృష్ణ, మాజి సర్పంచ్ కృష్ణవేణి, ఉపసర్పంచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎ.బి.వి.పి 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన విద్యార్థి నాయకులు




ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 76వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోరుట్ల నగరంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి మాడవేణి సునీల్ మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం నిరంతరం అనేకమైన ఉద్యమాలు నిర్వహిస్తూ నిత్యం సమాజం సమాజం కోసం దేశం కోసం పాటుపడే ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ జాతీయ పునర్ నిర్మాణమే లక్ష్యంగా అనేకమంది విద్యార్థులను దేశభక్తి వైపు జాతీయత భావం వైపు నడిపిస్తూ కేవలం ఆందోళనత్మక కార్యక్రమాలకే పరిమితం కాకుండా నిర్మాణాత్మక కార్యక్రమాలు సైతం నిర్వహిస్తూ సమాజానికి మరింత దగ్గరగా నిత్యం విద్యార్థి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని తెలంగాణ ఉద్యమంలో సైతం ఏబీవీపీ పాత్ర కేఐసిలకమని గుర్తు చేశారు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సుమారు 60 లక్షల మెంబర్షిప్ తో ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థుల సంస్థ ఏది అంటే ఏబీవీపీ అని కొనియాడారు ఇలాంటి సంస్థలు పనిచేయడం గర్వంగా ఉందని వారు అన్నారు, అనంతరం విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ విభాగ్ కన్వీనర్ మామిడిపల్లి పవన్ , నగర సంయుక్త కార్యదర్శి మహాదేవ్ , ప్రణయ్, నితీష్ కుమార్, రాకేష్, పవన్, విష్ణువర్ధన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కోరుట్ల పట్టణంలోని జువాడి భవన్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుజువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తరాలు మారిన ఆయన పాలనఎవరు మర్చిపోలేనిదని అన్నారు ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజ%శీ% నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి వార్డ్ కౌన్సిలర్ ఎంబెరీ నాగభూషణంఎంబేరి సత్యనారాయణ మచ్చ కవిత మాజీ కౌన్సిలర్ సోగ్రాభి పట్టణ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్ దండవేని వెంకట్ ఎడ్ల రమేష్ మల్లారెడ్డి చిట్టి మిల్లి రంజిత్ గుప్తా తుపాకుల బాజన్న పాతర్ల సత్యం రిజ్వాన్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సైదు గంగాధర్ పోగుల భూమన్న కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసే నివాళు లర్పించిన సుతారి శ్రీనివాసరావు

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్



హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో సోమవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదినం సందర్భంగా ఆయన విగ్రహానికి సుతారి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మూడో రోజు కు చేరిన అంగన్వాడీ ల రిలే నిరాహార దీక్షలు: సిపిఎం జిల్లా కార్య దర్శి తుమ్మల వెంకట రెడ్డి




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జూలై 8 : అంగన్వాడీ లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆలోపు రిటైర్మెంట్ ప్రక్రియ నిలిపి వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి డిమాండ్ చేశారు.కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరాయి.మూడో రోజు దీక్షలకు మద్దత్తు తెలుపుతూ వెంకట రెడ్డి మాట్లాడుతూ, అంగన్వాడీ ల న్యాయమైన డిమాడ్ల ను మంత్రి జోక్యం చేసుకొని వెంటనే పరిష్క రించాలని కోరారు. 40 ఏండ్లు సర్వీస్ చేసిన వారిని ఎలాంటి గుర్తింపు లేకుండా పంపడం ఏంటని అన్నారు. కొంతమంది ఆయాలకు వారి వద్ద ఉన్న పాత రికార్డు ప్రకారం వయసు తక్కువ అంటే 65 ఏండ్లు లోపల ఉన్నప్పటికీ మీరు రిటైర్ అయ్యారు ఇక నుండి సెంటర్కు రావద్దని సడెన్ గా చెప్పడం తో కొంతమంది ఎలా బ్రతకాలో తెలియక అయోమయం లో ఉన్నారని అన్నారు. అంగన్వాడీ ల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సిపిఎం అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్య క్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, వ్యకస జిల్లా ఉపాధ్యక్షులు పి చిట్టిబాబు, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్, సీఐటీయూ నాయకులు ఉపేంద్రచారి, రమేష్, బ్రహ్మచారి,కవిత, రజిత అంగన్వాడీలు సరోజన,సరిత,జమున రాణి, రుక్మిణి, మంజుల,సూరమ్మ, పార్వతి, వెంకటేశ్వరి, సాంబ లక్ష్మి, నాగరత్నం, వెంకట లక్ష్మి, చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:

మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారంఘనంగా నిర్వహించడం జరిగింది దుమ్ముగూడెం మండలం తురుబాక పంచాయతీ పరిధిలోని రెడ్డిపాలెం లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే రైతులకు రుణమాఫీ జల యజ్ఞం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ 108 104 సేవలు రెండు రూపాయల కిలో బియ్యం, అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించి,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర ప్రజలు హృదయాల్లో, చిరస్థాయిగా నిలిచిపోయారని, కొనియాడారు. అదేవిధంగా మండల పరిధిలోని కాశీనగరం గ్రామంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు డాక్టర్ గడ్డం ఆదామ్ ఆధ్వర్యంలో, లక్ష్మీనగరం గ్రామంలోని వైయస్సార్ అభిమానుల ఆధ్వర్యంలో కూడా వైయస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వీరమాచనేని వినీల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గడ్డం బాలాజీ, నటరాజ స్వామి, తెల్లం భీమరాజు,జిల్లా సోషల్ మీడియా మాజీ చైర్మన్ కనుబుద్ది దేవా, కెల్లా శేఖర్, మల్లారెడ్డి, లంక పూర్ణచంద్రరావు, గుమ్మడి శీను, డింగి సందీప్ రెడ్డి, సాయి రెడ్డి, వాసిరెడ్డి సాంబశివరావు, కొల్లాపూడి వరుణ్, భాస్కర్ రెడ్డి,మట్ట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.



ములుగు జులై 8:ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి లతో కలిసి పాల్గొని ప్రజల అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలు రెవిన్యూ శాఖ కు సంబంధించినవి (35), ఉద్యోగాలకు సంబంధించినవి (02), పెన్షన్ లు (01),ఇతర శాఖలకు సంబంధించినవి (8), మొత్తం (46) దరఖాస్తులను స్వీకరించడం జరిగినదని తెలిపారు.ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి అర్జీదారుల సమస్యలను, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలోఆర్ డి ఓ సత్యా పాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, డి ఎమ్ హెచ్ ఓ అప్పయ్య, ఎస్సీ ఈడి తుల రవి, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయచంద్ర , సివిల్ సప్లై మేనేజర్ బి రాంపతి , మైనార్టీ శాఖ అధికారి ప్రేమలత, జిల్లా అధికారులు, వివిధ శాఖల సంబంధిత అధికారులు 9 మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శాఖ.పంచాయతీ సెక్రటరీ ల సమన్వయ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఈదయ్య. అధ్యక్షతన వైద్య శాఖ. పంచాయతీ సెక్రటరీ ల సమన్వయ సమావేశం జరిగినది.రెండు శాఖల అధికారులు సమన్వయం తో గ్రామాలలో పారిశుధ్యం.మురికి కాలువల నిర్వహణ.దోమలు పెరగకుండా నివారణ చర్యలుయాంటి లార్వాల్ తేమి ఫాస్ ద్రావణం చల్లడం.ఫోగింగ్ (మలతీయన్ పొగ) చేయాలని.మంగళ వారం, శుక్ర వారం డ్రై డే గా పాటించి నీటి నిల్వలు లేకుండా చూడాలని ఆదేశించారు..డా.దివ్య నయన మాట్లాడుతూ. ఇంటి,ఇంటి జ్వరం సర్వే నిర్వహణ. ఎక్కువ జ్వరాలు నమోదు అవుతున్న గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం. జ్వరం తగ్గేవరకు కేసులు ఫాలో అప్ చేయాలి.. అందరూ దోమతెరలు కట్టుకునే విధం గా అవగాహన కల్పించాలి.వైద్య సిబ్బంది,ఆశాలు,పంచాయతీ సెక్రటరీలు సమన్వయం తో పని చేసి జనం రోగాల బారిన పడకుండా అవగాహన కల్పించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ అలీ హాజరత్,డి.పి.ఎం.ఓ సత్య నారాయణ,సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంతు,హెచ్.ఈ.ఓ వేణు గోపాల కృష్ణ,హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, గ్రామ పంచాయతీ సెక్రటరీ లు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్పేట్ :- ఆరోగ్యశ్రీ ప్రధాత డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఘనంగా 75 జయంతి వేడుకలు



గోపాల్ పేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి నివాళులు అర్పించి."జోహార్ వైయస్సార్ వైయస్సార్ అమర్ హై" అంటూ నినాదించారు మహానేత అందించిన పథకాలను గుర్తు చేసుకుంటూ టౌన్ అధ్యక్షుడు శివన్న మాట్లాడుతూ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2003లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని 2004లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం చేసి పాదయాత్ర సమయంలో ప్రజల కార్మికులు కర్షకులు బాధలు తెలుసుకున్నారు. రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, 108,104 వైద్య సేవలు పేద విద్యార్థులకు కూడా ఉన్నత చదువులు చదువుకోవాలని లక్ష్యంతో స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఇప్పుడు ప్రతి పేద విద్యార్థులకు అందుతుందంటే వైయస్సార్ ఘణతే, ఎన్నో కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందారు గొప్ప నాయకున్ని కోల్పోవడం బాధాకరమని అన్నారు.రేషన్ షాపుల్లో రెండు రూపాయల కిలో బియ్యంతో పాటు 9రకాల నిత్యావరాల్ని సరుకులు కూడా తక్కువ ధరకే అందించారు.వృద్ధులు,వితంతువులకు, వికలాంగులకు పెన్షన్, ఇల్లు లేని పేదల కోసం ఇందిరమ్మ పథకం ద్వారా ఇళ్ల నిర్మాణం చేపట్టారు. ఈ సమావేశంలో ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్యశిల్లారెడ్డి,టౌన్ అధ్యక్షుడు శివన్న, ఉపాధ్యక్షుడు మంగదొడ్డి నాగ శేషు యాదవ్, యూత్ అధ్యక్షుడు ఎండి బాలపీర్, మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వార్డు నెంబర్ కేతపల్లి వెంకటయ్య, బ్యాదరీ శాంతయ్య,పార్థసారథి, కాలిక్, మెకానిక్ శంకర్, డి నాగరాజు యాదవ్, తెలుగు బాలయ్య, కొంకలి కృష్ణయ్య, శివాలు ,శ్రీశైలం, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు మహానేతకు నివాళులు అర్పించారు.

## కటిక్ సంఘం అధ్యక్షుడుగా ఎంపికైన డబ్బికార్ శ్రీనివాస్ కు సన్మానం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- దక్షిణ భారత కటిక్ సంఘం అధ్యక్షుడుగా ఎంపికైన ఆలిండియా కటిక్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి డబ్బికార్ శ్రీనివాస్ అచ్చంపేటకు వచ్చిన సందర్భంగా అచ్చంపేట ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆలిండియా కటిక్ ఫెడరేషన్ కార్యదర్శి మండికారి బాలాజీ , అచ్చంపేట ఆరె కటిక సంఘం అధ్యక్షుడు లింగకారి బాలాజీ, పట్టణ అధ్యక్షుడు మండికారి లక్ష్మణ్,ప్రధాన కార్యదర్శి లింగకారి ఖాజాజీ లు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా సమాజం కోసం కష్టపడుతున్న శ్రీనివాస్ నేతృత్వంలో రిజర్వేషన్ సాధనకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సన్మాన గ్రహీత దక్షిణ భారత కటిక సంఘం అధ్యక్షుడు డబ్బికార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరె కటికలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆపనని అయన తెలిపారు. అన్ని రాష్ట్రాల కటిక వారిని ఏకం చేస్తానని అయన తెలిపారు. సమాజంలో తగిన గౌరవం,హక్కులు దక్కేంత వరకు కృషి చేస్తానని చెప్పారు. అందుకు గ్రామ స్థాయి నుండి ఢిల్లీ వరకు పోరాటం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఉత్తర భారతము మాదిరి ఇక్కడా రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం సీనియర్ నాయకులు మండికారి శివాజీ,మండికారి జాంగిర్,మంగళగిరి ఉన్నాజీ, దుర్గా భవాని మహిళా సంఘం అధ్యక్షురాలు మండికారి లక్ష్మీ బాయి, డబ్బికార్ రాజేశ్వరి,ఝాన్సీ రాణి, మల్లెకేడి లక్ష్మీ బాయి, లింగకారి అశోక్, లష్కర్ ఖాజా,బాలాజీ,శంకర్ జీ,ధర్మాజీ, సందీప్,పాండు,మల్లాజి,హుస్సేన్ జీ, గణేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్ఫూర్తి సేవరత్న అవార్డుకు ఎంపికైన డాక్టర్ పేట భాస్కర్



ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల

జాతీయ స్థాయిలో సామాజిక ఉద్యమాలకు ఊపిరిగా నిలుస్తున్న కోరుట్ల పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ కు జాతీయ స్థాయిలో భారతీయ స్ఫూర్తి సేవ రత్న అవార్డుకు ఎంపికైయ్యరు. ముప్పై సంవత్సరాల క్రితం అప్పటి కరీంనగర్ ఉమ్మడి జిల్లా బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా ప్రారంభమైన ప్రస్థానం బహుజన ఉద్యమాలతో పాటు జాతీయ సామాజిక నేత మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్ర నాయకుడిగా ఎదగడమే కాకుండా అక్షర జ్ఞానమే ఆయుధమంటు 'ప్రజాదండోర' పత్రిక సంపాదకులుగా, సామాజిక, ప్రజా ఉద్యమాలతో పాటు తెలంగాణ ఉద్యమంలో సైతం ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా క్రియాశీలకంగా వ్యవరించారు. స్థానికంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ సాధించడంలో ప్రధాన భూమిక పోసించిన తీరు ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తోంది. ప్రస్తుతం రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ జాతీయ స్థాయిలో చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నందుకు గాను సోషల్ సర్వీస్ కేటాగిరిలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి ఈ మధ్యనే డాక్టరేట్ అవార్డు కూడా పొందారు. ఇప్పుడు స్ఫూర్తి సర్వీసెస్ సోసైటీ ఇండియా ఎన్జీవో సంస్థ నుండి జాతీయ స్ఫూర్తి సేవరత్న అవార్డు దక్కింది. సంస్థ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆద్వర్యంలో ఈనెల 13న హైదరాబాద్లో సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానం చేయనున్నారని పేట భాస్కర్ తెలిపారు.

## ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్



ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 8:ప్రతి ఇంటి నుంచి ఒక ఇన్నోవేటర్ తయారు కావాలని, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. పేర్కొన్నారు.ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ఆవిష్కరించి, నూతన ఆవిష్కరణలకు ములుగు జిల్లా వేదికగా నిలవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం పై అధికారులతో జిల్లా కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. చదువు వయస్సుతో పని లేదని, ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధి కారులు పాఠశాలలతో పాటు, గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని పేర్కొన్నారు. ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణ లతోపాటు తదితర ఆవిష్కరణ లను ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. వాటికి సంబంధించిన ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫోటోలు, 100 పదాల తో రాసి, ఆసక్తి గల వారు తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. వృత్తి, ఊరు పేరు, జిల్లా పేరుతో వివరాలతో ఆగస్టు 5వ తేదీలోగా పంపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ, సి హెచ్ మహేందర్ జి, ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి, జిల్లా అధికారులు, ఈ.డి.ఎం. దేవేందర్, టి ఎస్ ఐ సి జిల్లా కఆర్డినేటర్ దుప్పటి భరత్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ 75వ జయంతి వేడుకల్లో లో కూన శ్రీశైలం గౌడ్



ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా షాపూర్ నగర్ లోని వైయస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఘనంగా నివాళులర్పించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిగా వైయస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో ఇప్పటికీ ఉన్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, 108 లాంటి గొప్ప పథకాలు రాజశేఖర్ రెడ్డి అమలు చేసి పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్ దని గుర్తు చేసారు. వైయస్సార్ చేసిన మంచి పనులే ఆయనను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంచిందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని శ్రీశైలం గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సొంటిరెడ్డి పున్నారెడ్డి, లక్ష్మారెడ్డి, పాల కృష్ణ, ఓరుగంటి క్రిష్ణా గౌడ్, బుచ్చిరెడ్డి, బొబ్బ రంగారావు, కూన రఘు గౌడ్, మోతె శ్రీనివాస్ యాదవ్, బండి శ్రీనివాస్ గౌడ్, ఏర్వ వెంకటరమణ, ఆర్.లక్ష్మి, బేకు శ్రీనివాస్, పందరి, శివ, గణేష్, లాయక్, శ్రీధర్ రెడ్డి, రషీద్, దుర్గా రావ్, కృష్ణ యాదవ్, రషీద్ బేగ్, పూలమ్మ, శ్యామల, కుమ్మరి శంకర్, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు.

## వైయస్సార్ పథకాలు దేశానికి ఆదర్శం



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బచ్చన్నపేట మండలం పడమటి కేశ్వాపుర్ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచారని వారిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరుగొండ పరశురాములు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్. నిమ్మ సంజీవరెడ్డి. గ్రామ శాఖప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల నరసింహ యాదవ్ . గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు సుండు రవీందర్ కొమ్ము శ్రీధర్, బండారి భాస్కర్. ఆరుగొండ సాయిరాం. ఎర్రోళ్ల రాజు. కాగిత శ్రీనివాస్ రెడ్డి. కాగితా అమరేందర్ రెడ్డి. తుప్పుడు రాములు. పెద్దరాం నరసింహులు. కొమ్ము ఇస్తారి. మర్రి లక్ష్మణ్. తుప్పుడు మల్లయ్య. తదితరులు పాల్గొనడం జరిగింది.

## పట్టణ అధ్యక్షుడి ఆధ్వర్యంలో

## వైఎస్ఆర్ జయంతి వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటకొమ్మూరి ప్రతాప్ రెడ్డిఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, జయంతి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కోడూరిమహాత్మాచారి ,ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ పుష్ప బాలకిషన్ గౌడ్, ఎండి మసూద్, నువ్వు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని, పేద ప్రజలకు వరంగల్ నిలిచిన ఆరోగ్యశ్రీ ఉచిత కరెంటు రుణమాఫీ ఇలాంటి పథకాలు తీసుకువచ్చి పేద ప్రజల సంక్షేమమే ఏకైక నిజంగా నిలిచిన నాయకుడు అని అన్నారు ,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిలి స్వామి,టౌన్ ఉపాధ్యక్షుడు కవ్వం రాజిరెడ్డి, గంధమల కృష్ణయ్య, లక్కర్స్ వెంకటేశ్వర్లు, మహమ్మద్ గౌస్ ,గోలి బుచ్చిరాజ్, యూసుఫ్, రామకృష్ణ, పెద్దటి శీను, కొత్తపల్లి కిరణ్, వడ్డేపల్లి వెంకట్, రెడ్డి చిమ్ముల సుధాకర్ రెడ్డి, పెనుమెల్లి వెంకటేష్, దాచుపల్లి రాజయ్య, నీల మల్లేష్, మచ్చ సుధాకర్ ,అట్ల నర్సిరెడ్డి, పులిగిల్ల కనకయ్య, వలబోజు భాస్కరాచారి, బండ్లపల్లి పెంటయ్య ,కూంద్ర జార్జి రాగిశెట్టి, కిషన్, కర్రె రవి ,ఎండి అస్లాం, గంధమల ప్రవీణ్, రాగిశెట్టి శ్రీను, గంధమల్ల రమేష్, అల్వాల్ ఉప్పలయ్య, పురాణం, శీను కామెడీ అమృత రెడ్డి నర కరుణాకర్, అబ్బ సాయిలు ,గంధమల్ల జంపయ్య పనుపెల్లి నర్సారెడ్డి పెద్ద చిట్టి మోహన్ రెడ్డి మండల యూత్ నాయకులు కంటెం కరుణాకర్, అఖిల్ మాల ,అభి వర్మ, మోహన్ గౌడ్ ,లక్కాస్ శ్రీకాంత్ వర్మ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులను పర్మినెంట్ చేయాలి...



ఐఎఫ్టియు డివిజన్ నాయకులు కొండ చరణ్ డిమాండ్...ప్రజా గొంతుక ప్రతినిధి / దుమ్ముగూడెం:దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల పంప్ హౌస్ వద్ద మిషన్ భగీరథ కార్మికులను ఐఎఫ్టియు నాయకత్వం కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు భద్రాచలం ఏరియా డివిజన్ నాయకులు కొండా చరణ్ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ మిషన్ భగీరథ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మిషన్ భగీరథ కార్మికులను పర్మినెంట్ చేయాలనీ అన్నారు మిషన్ భగీరథ కార్మికులకు పెట్రోల్ అలవెన్స్ ఇవ్వాలనీ అన్నారు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి కనీసం వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలనీ అన్నారు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలనీ అన్నారు అక్రమ తొలగింపులు నిలుపుదల చేయాలనీ అన్నారు జీతం కంపెనీ నుంచి కాకుండా ప్రభుత్వం నుంచే నేరుగా కార్మికుడి అకౌంట్ లోకి జమ చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు కళ్యాణ్ సాయి చందు దాసు శివకృష్ణ వంశీ కాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్చన్నపేటలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , బచ్చన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి గ్రామములో గ్రామశాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిదంగా మండల కేంద్రంలో మండల పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జయంతి ఉత్సవలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ మసాపేట రవీందర్ రెడ్డి, జంగిటి విద్యానద్ ,అల్వాల ఎల్లయ్య, గంగం బుచ్చిరెడ్డి ఈదూలకంటి వెంకటరెడ్డి ,నిల రమేష్ ,దాచిపల్లి నర్సింగరావు, అంబాలా ఆగయ్య, దిడ్డిగ రమేష్, గార్లపాటి మహిపాల్ రెడ్డి ,సందేలా రాములు, కొంకా కనుకరాజు , బొమ్మేనా రాజయ్య, కర్ణాకర్ రెడ్డి, గుత్తి సిద్ధిరములు, ఉప్పరి సత్తయ్య, గోలి బుచ్చిరాజు, అలవలా రమేష్ ,పంది పల్లి ఎల్లరెడ్డి, చీమ్ముల సుధాకర్ రెడ్డి పిన్నిటి బాపు రెడ్డి ,చల్ల సంతోష్ రెడ్డి ,జంగిలి స్వామి మేక రవి అట్కూరు బాలసిద్దులు యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఎద్దు హరీష్ కుమార్ మోహన్ నరేష్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.






## అభివృద్ధియే లక్ష్యంగా పనిచేశా..

ప్రజలకు, నాయకులకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు

మాజీ ఎంపీటీసీ ఎండి మసూద్

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.







జనగామ జిల్లాబచ్చన్నపేట మండలంలోఆలింపూర్ గ్రామంలో ఎంపీటీసీగా పదవీ విరమణ పొందిన మొహమ్మద్ మసూద్ కు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది అంగన్వాడీ టీచర్లు గ్రామంలో వివిధ వర్గాల ప్రజలు ఆదరాభిమానాలతో ఘన సన్మానం నిర్వహించారు, అనంతరం మసూద్ మాట్లాడుతూ, తమ ఐదేళ్ల పాలనలో రెండు సంవత్సరాలు కరోనా కష్టకాలంలో గడిచిపోయింది అని కరోనా సమయంలో గ్రామాన్ని కంటికి రెప్పలా కాపాడుకున్నామని అన్నారు.గడచిన ఐదేళ్లలో గ్రామంలో ఎంపీ నిధుల కింద ఐదున్నర కోట్ల రూపాయలతో బచ్చన్నపేట బసిరెడ్డిపల్లి నుండి ఆలింపూర్ వరకు రోడ్డు వెంచడం జరిగింది పది లక్షల రూపాయలు వివిధ అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు ,ప్రత్యేకంగా పిఓటి కింద 120 మంది రైతులకు సీలింగ్ పట్టాలు ఇప్పిచ్చామని 98 పెన్షన్లు, అదేవిధంగా మండలంలో మండల పరిషత్ ప్రతిపక్ష నేతగా అనేక సమస్యలు పరిష్కరించడానికి బలమైన గొంతు వినిపించామని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి నీ గ్రామస్తులు సన్మానించారు ,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అంగన్వాడీ టీచర్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాకాల కర్ణాకర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి నరసింహులు, బిజెపి పార్టీ యూత్ అధ్యక్షులు గంగారబోన నరసింహులు, మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఇక్బాల్, నజీర్, మంతపురి రాములు, శాంతయ్య, పరమేష్ ,శ్రీనివాస్, పెద్దపాటి, కరుణాకర్ ,గంట తిరుపతిరెడ్డి, పర్వతం పాపయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు పారుపల్లి సంపత్ ,మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు వీరితోపాటు గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పర్ణశాల సీతమ్మ వారి

## నార చీరల ప్రాంతం



ప్రజా గొంతుక ప్రతినిధి /దుమ్ముగూడెం: గతరెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల సీతమ్మ వాగు ఉప్పొంగింది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదకు సీతమ్మ నార చీరలు ప్రదేశం నీట మునిగాయి. ఆదివారం రాత్రి భారీ వర్షానికి వరద నీరు సీతా వాగులకి ప్రవేశించి సీతమ్మ వారి నార చీరల ప్రదేశం, శ్రీరామచంద్రమూర్తి రాతి సింహాసనం, లక్ష్మణుడు సూర్పనక్క ముక్కు చెవులు కోసిన ప్రదేశం పూర్తిగా నీట మునిగాయి. నార చీరలు ప్రదేశంలో అకస్మాత్తుగా వరద చేరుకోవడంతో దుకాణాలు పూర్తిగా మునిగి తడిసిపోయాయి.

## అంతర్జాతీయ నాసా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్/కరీంనగర్

స్థానిక బోయవాడ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన నాసా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ఏజీఎం ఎం రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ రెడ్డి మాట్లాడుతూ, ఎనిమిదో తరగతికి చెందిన హృతికేష్, పదవ తరగతి చెందిన అమిత్, హరినాథ్, హృదన్ నాసా పోటీలలో పాల్గొని తమ ప్రతిభ చాటరాని తెలిపారు. ఈకార్యక్రమంలో కోర్డినేటర్ ప్రవీణ్,డీన్ విజయ్ కృష్ణ, నాసా ఇంచార్జి రమేష్, ఏ.ఓ మనోహర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాడి పశువును కాపాడపోయి విద్యుత్ షాకుకు యువకుడు మృతి



ప్రజా గొంతుక ప్రతినిధి /బచ్చన్నపేట మండలం.

విద్యుత్ షాక్ తగిలిన పాడి పశువును కాపాడపోయి యువకుడు జంగిటి స్వామి (30) మృతి చెందిన సంఘటన బచ్చన్నపేట మండలనారాయణపురం గ్రామంలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగాం జిల్లా నారాయణపురం గ్రామానికి చెందిన జంగిటి స్వామి(30) గ్రామంలోని పోతులోని కుంట భూమిలో పాడిపశు వులను మేపుతుండగా పాడిపశువు కొమ్ము కు విధ్యుత్ స్తంబం నుండి జారీ ఉండబడిన పవర్ సప్లై లేని లైన్ కాసారం బెండై ఎల్ టీ లైన్ తగలడంతొ లూజు లైన్ కు పవర్ సప్లై కావడంతో పాడిపశువును కాపడపోయిన జంగిటి స్వామి అక్కడికక్కడే మృతి చెందగా పాడిపశువు మృతి చెందింది. మృతుడికి తల్లి అన్నదమ్ములు ఇద్దరు ఉన్నారు. సంఘటన స్థలానికి బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ చేరుకోని జరిగిన సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు

## వైఎస్ఆర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ.

వైయస్ జగన్ వీరాభిమాని బొడ్డు ప్రవీణ్.

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా, బచ్చన్నపేట కేంద్రంలో, వైఎస్ జగన్ వీర అభిమాని బొడ్డు ప్రవీణ్, గోపాల్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ స్కూల్ లో మరియు అంగన్వాడి సెంటర్లో వైయస్ జయంతిని పురస్కరించుకొని రాజశేఖర్ రెడ్డి ఫోటోకు దండ వేసి కేక్ కట్ చేశారు, అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు, అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డిని తెలుగు ప్రజలు ఎనాడు మరిచిపోరని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో నిలిచిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
మంగళవారం09 జులై2024

# ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ,మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు పలు గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ మసాపేట రవీందర్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, నల్ల నాగుల వెంకట్ చారి, అల్వాల ఎల్లయ్య, పలు గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



























